KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 346 | శుక్రవారం 28 నవంబర్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

## నేటి మాట

సముద్రం మీద వచ్చే అలల మాదిరిగా కాకుండా సముద్రమంత లోతుగా ఆలోచించు.



-స్వామి వివేకానంద

# 'గ్రిడ్' పేరుతో గత సర్కార్ భూదందా..!

# భారీగా ఇండస్ట్రీ ల్యాండ్ కన్వర్షన్స్


- గ్రిడ్ పాలసీ పేరుతో భారీ భూదందా వెలుగులోకి
- ఇండస్ట్రీ ల్యాండ్లను హైరైజ్‌లుగా మార్చిన గులాబీ నేతల ఆటలు
- ఎన్నికల ముందు రహస్యంగా విడుదలైన ఫ్రీహోల్డ్ జీవోలు
- 450 ఎకరాలు బినామీల చేతుల్లోకి? పెద్దఎత్తున అనుమానాలు
- కూకట్‌పల్లి నుంచి కాటేదాన్ వరకు ల్యాండ్ కన్వర్షన్ బెడదలు
- మాజీ ఎమ్మెల్యేలు-మాజీ మంత్రుల భారీ లాభాలు బహిర్గతమవుతున్నాయి
- "అసలు గుట్టు విప్పుతాం" - డిప్యూటీ సీఎం భట్టి హెచ్చరిక

మిగతాది 2 లో

హైదరాబాద్ గ్రిడ్ పాలసీ పేరుతో గులాబీ పార్టీకి చెందిన కీలక నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, బినామీలు పెద్ద ఎత్తున భూ దందాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇండస్ట్రీ ఏరియాలోని భూ యజమానులతో ఒప్పందాలు చేసుకుని హైరైజ్డ్ బిల్డింగ్స్ నిర్మించి పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనాలు పొందినట్లు ప్రచారం జరుగుతున్నది.




## తెలంగాణ పంచాయతీ ఎన్నికల జీవో 46పై హైకోర్టులో పిటిషన్, వెనుకబడిన కుల సంఘాల సవాల్




2 లో

## పవన్ కల్యాణ్ తెలివితక్కువ మాటలు, జగదీష్ రెడ్డి ఫైర్!



2 లో

## 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో భారీ ఊరట, సింగిల్ బెంచ్ తీర్పుపై సీజే ధర్మాసనం సస్పెన్షన్!




2 లో

## గద్వాలలో మాజీ సర్పంచ్ హత్య కేసు, రూ.25 లక్షల సుపారీతో దారుణం! 10 మంది అరెస్ట్



2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు,కేసీఆర్ మాజీ ఓఎస్డీ రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించిన సిట్ అధికారులు




2 లో

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మృతిపై వదంతులు స్పందించిన అధికారులు!



2 లో

## మెడికల్ మాఫియా డొంక కదిలింది!

### 10 రాష్ట్రాల్లో ఈడీ ఊచకోత, లంచాల బండారం బట్టబయలు?



2 లో

## వైట్‌హౌస్ సమీపంలో ఉగ్రదాడి? ఇద్దరు నేషనల్ గార్డ్స్ తీవ్రంగా గాయపడ్డారు!

-ఆఫ్ఘన్ శరణార్థిపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం!జు



2 లో

## డీకే సీఎం అయితే నాకు ఓకే! సిద్ధరామయ్య అనుచరుడి ఊహించని ట్విస్ట్!



2 లో

కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి పీఠంపై కొనసాగుతున్న పోరులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వర్గానికి చెందిన అత్యంత సన్నిహిత అనుచరుడు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలను ఒక్కసారిగా ఊహించని మలుపు తిప్పాయి. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని సంచలన ప్రకటన చేశారు.

## బుల్డోజర్ల కింద కూలుతున్న పేదల బతుకులు, కూకట్‌పల్లి ప్రకాష్ నగర్‌లో ఉద్రిక్తత



2 లో

మరోసారి పేదల ఇళ్లపైకి ప్రభుత్వ బుల్డోజర్లు దూసుకొచ్చాయి. కూకట్‌పల్లి పరిధిలోని నల్ల చెరువు సమీపంలో ఉన్న ప్రకాష్ నగర్ కాలనీలో గురువారం ఉదయం హైడ్రా (హైడ్రా - హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ఏజెన్సీ) సిబ్బంది భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.మా ఇళ్లను కూల్చొద్దు! మేము ఎక్కడికి పోవాలి?" అంటూ స్థానిక పేద ప్రజలు, కాలనీవాసులు కూల్చివేతలను అడ్డుకున్నారు. హైడ్రా సిబ్బంది, పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

# ఇమ్రాన్ ఖాన్ జిందా హే..!

## హత్య వార్తలను ఖండించిన పాక్ రక్షణ మంత్రి



రావల్పిండి కారాగారంలో జైలు శిక్షను అనుభవిస్తున్న పాక్ మాజీ ప్రధాని, మాజీ క్రికెటర్ ఇమ్రాన్ ఖాన్ ను ఆర్మీ చంపేసిందంటూ ఆఫ్ఘానిస్తాన్ ప్రసారం చేస్తున్న మీడియా కథనాలు ప్రపంచవ్యాప్తంగా దావానలంలా వ్యాపించాయి. ఇక సోషల్ మీడియాలో ఇమ్రాన్ మర్డర్ వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇమ్రాన్ ఖాన్ మరణ వార్తలపై తాజాగా పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసీఫ్ రియాక్ట్ అయ్యారు.

ఇమ్రాన్ ఖాన్ సంపూర్ణం ఆరోగ్యంతో ఉన్నారని ఖవాజా ఆసీఫ్ తెలిపారు. ఆయనను మరో జైలుకు తరలించారని మీడియాలో తీవ్ర స్థాయిలో వస్తున్న వదంతులను కొట్టిపడేశారు. ఫైవ్ స్టార్ హెూటల్‌లో కంటే ఇమ్రాన్ ఖాన్‌కు మెరుగైన ఆహారం అందుతోందని, జైలులో భద్రంగా ఉన్నారని ఖవాజా ఆసీఫ్ పేర్కొన్నారు. డిసెంబర్ 2న ఇమ్రాన్ ఖాన్‌ను కలిసేందుకు కుటుంబ సభ్యులకు జైలు అధికారులు అనుమతినిచ్చారు. తాజా ప్రకటనతో రావల్పిండిలోని సెంట్రల్ జైల్ వద్ద పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ మద్దతుదారులు ఎట్టకేలకు ఆందోళనను విరమించారు.

# గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో బిగ్ రిలీఫ్

## డివిజన్ బెంచ్ సంచలన ఆదేశాలు

2015-16లో నిర్వహించిన గ్రూప్-2 మెరిట్ లిస్ట్‌ను తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు తమకు న్యాయం చేయాలంటూ ఇటీవలే పిటిషనర్లు మళ్లీ డివిజన్ బెంచ్‌కు అప్పీలుకు వెళ్లారు. ఈ మేరకు ఇవాళ మరోసారి వారి పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం సంచలన ఆదేశాలు జారీ చేసింది. మెరిట్ లిస్ట్ చెల్లదు అని చెప్పిన సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా కేసులో తదుపరి విచారణను మరో ఆరు వారాలకు వాయిదా వేస్తున్నట్లుగా న్యాయమూర్తులు ప్రకటించింది. కాగా, ఇదే కేసులో సింగిల్ బెంచ్ విచారణ సందర్భంగా జస్టిస్ నగేష్ భీమపాక హైకోర్టు ఆదేశాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించిందని, పరిధి దాటి వ్యవహరించిందని వ్యాఖ్యానించారు. వైట్నర్, దిద్దుబాటు ఉన్న జవాబుపత్రాల కరెక్షన్‌పై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.



ట్యాంపరింగ్ జరిగినట్లు తెలిసినా.. పేపర్ కరెక్షన్ చేయడం చట్టవిరుద్ధమని అన్నారు. సాంకేతిక కమిటీ సూచన ప్రకారం రీ కరెక్షన్ చేసి అభ్యర్థుల అర్హుల జాబితాను మళ్లీ మొదటి నుంచి నిర్ణయించాలని.. 8 వారాల్లోపు ఈ ప్రక్రియను ముగించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు సింగిల్ బెంచ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే, తాజాగా సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సస్పెండ్ చేస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం ఆసక్తికరంగా మారింది.

# రౌడీ షీటర్లకు ట్రాఫిక్ కంట్రోల్ డ్యూటీలు

నేరాలకు అడ్డుకట్ట వేయడం, శాంతి భద్రతలను కాపాడటంలో రాచకొండ పోలీసులు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంచుతూ కొత్త నేరాలకు పాల్పడకుండా అడ్డుకునే పోలీసులు ఇప్పుడు వారిని సామాజిక సేవలో భాగస్వాములను చేస్తూ సంస్కరణల వైపు ముందడుగు వేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నిర్వహణలో పాల్గొనేలా రౌడీషీటర్లను ప్రోత్సహిస్తున్నారు. దీని ద్వారా వారిలో సామాజిక బాధ్యతను పెంచడం, నేరాలకు దూరంగా ఉండేలా వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.



2 లో

ఈ వినూత్న కార్యక్రమంలో భాగంగా, బుధవారం తొలిసారిగా 60 మంది రౌడీషీటర్లు ట్రాఫిక్ విధులు నిర్వహించారు. వీరిని కుషాయిగూడ, ఉప్పల్, ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 20 మంది చొప్పున ఎంపిక చేశారు. వీరు ట్రాఫిక్‌ను నియంత్రించడంతో పాటు, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సాధారణంగా రౌడీషీటర్ల కదలికలు, వారు ఇంటి దగ్గరే ఉంటున్నారా లేదా నేరాలకు పాల్పడుతున్నారా అనే వివరాలు సేకరిస్తూ పోలీసులు నిఘా ఉంచుతారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాలతో ఈ కార్యక్రమానికి మరింత మెరుగులు దిద్దారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నిజమైన శక్తి..

## కాంగ్రెస్‌లో కాకపుట్టిస్తున్న డీకే ట్వీట్



2 లో

కర్ణాటకలో కాంగ్రెస్ సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య అధికార విభజన ఒప్పందం తీవ్రంగా ఉద్రిక్తతకు దారి తీసింది. 2023లో రూపొందిన ఈ ఒప్పందం ప్రకారం శివకుమార్, ఆయనకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు సీఎం మార్పుపై కాంగ్రెస్ హైకమాండ్‌పై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొస్తున్నారు. మరోవైపు సిద్దరామయ్య తాను ఎట్టి పరిస్థితుల్లోనూ సీఎం పదవిని వదులుకోబోనని ఇటీవల బహిరంగ వేదికపైనే ప్రకటనలు చేస్తున్నారు.

## తెలంగాణ పంచాయతీ ఎన్నికల జీవో 46పై హైకోర్టులో పిటిషన్, వెనుకబడిన కుల సంఘాల సవాల్

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 46ను సవాల్ చేస్తూ రాష్ట్ర హైకోర్టులో అత్యంత వెనుకబడిన కుల సంఘాలు పిటిషన్ దాఖలు చేశాయి.ఈ జీవోలోని అంశాలు తమ హక్కులకు భంగం కలిగిస్తున్నాయని పేర్కొంటూ, పిటిషనర్లు ఈ ఉత్తర్వును రద్దు చేయాలని కోరారు. పిటిషన్ దాఖలు చేసిన అనంతరం, పిటిషనర్ల తరఫు న్యాయవాది హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) ధర్మాసనం ఎదుట విషయాన్ని ప్రస్తావించారు. పంచాయతీ ఎన్నికల ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ పిటిషన్‌ను అత్యవసర పిటిషన్ కింద పరిగణించి, తక్షణమే విచారణ జరపాలని కోరారు. న్యాయవాది విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం, ఈ పిటిషన్‌పై నేడు విచారణ చేపడతామని స్పష్టం చేసింది. జీవో 46 చట్టబద్ధత, దాని వల్ల అత్యంత వెనుకబడిన కులాలపై పడే ప్రభావం వంటి అంశాలపై రేపటి విచారణలో హైకోర్టు వాదనలు వినే అవకాశం ఉంది.ఈ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చే తీర్పు పంచాయతీ ఎన్నికల ప్రక్రియపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని న్యాయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## పవన్ కల్యాణ్ తెలివితక్కువ మాటలు, జగదీష్ రెడ్డి ఫైర్!

కూటమి అధికారంలోకి వచ్చారు, కళ్ళకు గంతలు కట్టారు! ఉప ముఖ్యమంత్రి అయ్యారు. కానీ... మాటల్లో మాత్రం అదే పాత వైఖరి! ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన జగదీష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు ఇవి!

"పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు! దీంట్లో ఎలాంటి అనుమానం లేదు. మెదడు వాడకుండా నోటికొచ్చినట్లు మాట్లాడే వాళ్లు కూడా... ఉప ముఖ్యమంత్రులు అవుతున్నారు! ఇదే ఈ దేశంలో ఉన్నటువంటి పరిస్థితి.

అసలు మా దిష్టి వాళ్ళకి తాకడం కాదు! ఇన్నేండ్లు... ఇన్నేండ్లు వాళ్ల దిష్టి... మా తెలంగాణకు తాకింది! వాళ్ళు మా తెలంగాణను పీడించారు! ఎర్రి మాటలు మాట్లాడకండి అంటూ జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఉప ముఖ్యమంత్రి పదవిలో ఉన్న పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి చేసిన ఈ హాట్ కామెంట్స్‌పై మీరేమంటారు?

## 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో భారీ ఊరట, సింగిల్ బెంచ్ తీర్పుపై సీజే ధర్మాసనం సస్పెన్షన్!

2015-16లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో కీలక ఉపశమనం లభించింది. ఇటీవల సింగిల్ బెంచ్ ఇచ్చిన వివాదాస్పద తీర్పును హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) ధర్మాసనం సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

హైకోర్టులోని సింగిల్ బెంచ్ కొన్ని రోజుల క్రితం 2015-16 గ్రూప్-2 పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఈ ఆదేశాలకు ప్రధాన కారణం అభ్యర్థుల జవాబుపత్రాల్లో వైట్నర్ వాడకం, దిద్దుబాట్లు ఉండటం మరియు వాటి మూల్యాంకనం పట్ల అభ్యంతరం వ్యక్తం చేయడమే. ఈ తీర్పుతో అప్పటికే ఎంపికైన వేలాది మంది ర్యాంకర్లు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

సింగిల్ బెంచ్ తీర్పుపై ర్యాంకర్లు హైకోర్టు సీజే ధర్మాసనంను ఆశ్రయించారు. పిటిషన్లను పరిశీలించిన ధర్మాసనం, సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ (సస్పెండ్ చేస్తూ) మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా పరిణామం గ్రూప్-2 ర్యాంకర్లకు పెద్ద ఊరట కల్పించింది.

ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమ స్థానాలను కోల్పోకుండా ఈ నిర్ణయం తాత్కాలికంగా రక్షించినట్లయింది. ఈ కేసుపై తదుపరి విచారణలో వెలువడనున్న తుది నిర్ణయం కోసం అభ్యర్థులు, ఉద్యోగార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## గద్వాలలో మాజీ సర్పంచ్ హత్య కేసు, రూ.25 లక్షల సుపారీతో దారుణం! 10 మంది అరెస్ట్

జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం నందిన్నె గ్రామ మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. రాజకీయ ఆధిపత్యం, భూతగాదాలే ఈ హత్యకు ప్రధాన కారణమని గుర్తించిన పోలీసులు, పది మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు.

నందిన్నె గ్రామానికి చెందిన చిన్న భీమరాయుడు (మృతుడు) మరియు ప్రధాన నిందితుడు మిల్లు వీరన్నల మధ్య కొంతకాలంగా రాజకీయపరమైన ఆధిపత్య పోరాటాలు, అలాగే భూమికి సంబంధించిన తగాదాలు నడుస్తున్నాయి. ఈ విభేదాలు చిలికి చిలికి గాలివానగా మారి వీరన్న... భీమరాయుడిని అడ్డు తొలగించుకోవాలని పథకం వేశాడు.

ఈ క్రమంలోనే, భీమరాయుడి హత్యకు మిల్లు వీరన్న ఏకంగా రూ.25 లక్షల సుపారీ ఇచ్చి హంతకులను నియమించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ దారుణానికి పాల్పడేందుకు వీరన్న స్థానికులతో పాటు కర్నూలు జిల్లాకు చెందిన వ్యక్తులను కూడా ఉపయోగించినట్లు తెలుస్తోంది.

ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడైన మిల్లు వీరన్న సహా మొత్తం 10 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు తెలిపారు.రిమాండ్‌కు తరలించిన వారి వివరాలు, మిల్లు వీరన్న (ప్రధాన నిందితుడు), కుర్వ సురేందర్,బోయ వీరన్న,తెలుగు మధు బాబు,తెలుగు కృష్ణ, సంజీవులు, బైరీ సుంకన్న,బైరీ కేశన్న,ప్రభుస్వామి,హరిజన్ రాజేశ్

ఈ కేసులో కర్నూలు జిల్లాకు చెందిన ఈశ్వర్వయ్య గౌడ్ అనే వ్యక్తి ఇంకా పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని ఎస్పీ వెల్లడించారు.

నిందితుల నుంచి పోలీసులు రూ.8,50,000 నగదు, 4 కార్లు, 1 బొలెరో వాహనం, 2 బైక్‌లు, 11 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్యకు సంబంధించిన అన్ని కోణాల నుంచి విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు.

## మెడికల్ మాఫియా డొంక కదిలింది!

### 10 రాష్ట్రాల్లో ఈడీ ఊచకోత, లంచాల బండారం బట్టబయలు?

దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల అనుమతుల వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్వహించిన సోదాలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 10 రాష్ట్రాల్లోని 15 ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగిన ఈ తనిఖీలు వైద్య విద్యారంగంలో పాతుకుపోయిన భారీ అవినీతి నెట్‌వర్క్‌ను బయటపెట్టే దిశగా తొలి అడుగుగా కనిపిస్తున్నాయి. మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వడం, తనిఖీలకు సంబంధించిన గోప్యమైన సమాచారాన్ని లీక్ చేయడం కోసం నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి) అధికారులతో సహా ప్రభుత్వ అధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పినట్లు ఈడీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.ఈడీ ఈ దర్యాప్తును సీబీఐ గతంలో (జూన్ 30, 2025 నాటి) నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా చేపట్టింది. ఈ ఎఫ్ఐఆర్ లంచాల ద్వారా జరిగిన మోసాలను స్పష్టంగా పేర్కొంది. గోప్య సమాచారం ముందుగానే తెలుసుకోవడం ద్వారా, మెడికల్ కాలేజీలు తనిఖీలను తప్పుదోవ పట్టించడానికి, ఫేక్ ఫ్యాకల్టీని ('గోస్ట్ ఫ్యాకల్టీ'), అబద్ధపు రోగులను చూపించడానికి, ఆస్తుల వివరాలను మార్చడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ అక్రమ లావాదేవీల ద్వారా కూడబెట్టిన సొమ్మును ఎక్కడికి మళ్లించారు, మనీ లాండరింగ్ ఎలా జరిగింది అనే కోణంలో ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. వందల కోట్ల రూపాయల నిధులు చేతులు మారి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో ఏడు మెడికల్ కాలేజీల ప్రాంగణాలతో పాటు ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రైవేట్ వ్యక్తుల ఇళ్లలో ఈ సోదాలు జరిగాయి. ఈడీ తనిఖీల్లో కీలకమైన పత్రాలు, డిజిటల్ ఆధారాలు, హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఆధారాల ద్వారా మరికొందరు ప్రభుత్వ అధికారులు, కాలేజీల యాజమాన్యాలు అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. దేశ వైద్య విద్యారంగంలోనే ఇదొక పెద్ద కుంభకోణంగా బయటపడే అవకాశం ఉంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు,కేసీఆర్ మాజీ ఓఎస్డీ రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించిన సిట్ అధికారులు

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగవంతం చేసింది. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) వద్ద ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (OSD)గా పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని సిట్ అధికారులు గురువారం విచారించారు.జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరైన రాజశేఖర్ రెడ్డిని అధికారులు సుమారు రెండు గంటల పాటు ప్రశ్నించారు.విచారణ అనంతరం, సిట్ అధికారులు ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.గతంలో అరెస్ట్ అయిన నిందితులలో ఒకరైన, అప్పటి టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా రాజశేఖర్ రెడ్డిని విచారించినట్లు తెలుస్తోంది. రాధా కిషన్ రావు తన వాంగ్మూలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరును ప్రస్తావించినట్లు, కేసీఆర్ కుటుంబ సభ్యులు, పార్టీలో సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకు తాము పనిచేశామని పేర్కొన్నట్లు సమాచారం.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల సంఖ్యలో ఫోన్ నంబర్లను అక్రమంగా ట్యాప్ చేశారన్న ఆరోపణలపై సిట్ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావుతో పాటు పలువురు పోలీసు అధికారులను విచారించారు.

రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించడం ద్వారా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి కీలక సమాచారం రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో తాజా పరిణామం మరింత ఉత్కంఠను పెంచింది.

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మృతిపై వదంతులు స్పందించిన అధికారులు!

మాజీ ప్రధాని, తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (PTI) అధినేత ఇమ్రాన్ ఖాన్ జైలులో మృతి చెందారంటూ గత కొంతకాలంగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే, ఈ ప్రచారాన్ని అక్కడి అధికారులు, ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. ఇమ్రాన్ ఖాన్ మరణించారనే వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని, అదంతా పూర్తిగా ఫేక్ ప్రచారం అని అధికారులు స్పష్టం చేశారు.

ఆరోగ్య పరిస్థితి: ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంగా ఉన్నారని, ఆయనకు అవసరమైన వైద్య సహాయం కూడా అందుతోందని అధికారులు తెలిపారు.

భోజనం: అడియాలా జైలు అధికారులు సైతం ఓ ప్రకటన విడుదల చేస్తూ, ఇమ్రాన్ ఖాన్‌కు మంచి భోజనం అందిస్తున్నామని వెల్లడించారు.

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజ్ ఆసిఫ్ సైతం ఈ విషయంపై స్పందించారు. ఇమ్రాన్ ఖాన్ జైలులో సౌకర్యవంతంగా ఉన్నారని, ఆయనకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఖవాజ్ సైతం క్లారిటీ ఇచ్చారు. దీంతో, పాక్ మాజీ ప్రధాని ఆరోగ్యంపై నెలకొన్న అనుమానాలు, వదంతులకు తెరపడినట్లయింది.

## వైట్‌హౌస్ సమీపంలో ఉగ్రదాడి? ఇద్దరు నేషనల్ గార్డ్స్ తీవ్రంగా గాయపడ్డారు!

### -ఆఫ్ఘన్ శరణార్థిపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం!

అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌కు అత్యంత సమీపంలో జరిపిన కాల్పుల ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో ఇద్దరు నేషనల్ గార్డ్స్ గాయపడ్డారు. ఈ దాడిని ఉగ్రవాద చర్యగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న భద్రతా బలగాలు... గాయపడిన గార్డ్స్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రకటించాయి.

ఈ దారుణమైన ఘటనపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన సమయంలో ఆయన ఫ్లోరిడాలో ఉన్నప్పటికీ, వెంటనే స్పందించారు.ఈ అమానుషకానికి పాల్పడిన జంతువు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. మన గొప్ప నేషనల్ గార్డ్‌ను, సైన్యాన్ని దేవుడు ఆశీర్వదిస్తాడు. నేను, అధ్యక్ష కార్యాలయానికి సంబంధించిన ప్రతి ఒక్కరూ మీతో ఉన్నాం!" – డొనాల్డ్ ట్రంప్.

ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చిన వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు అధికారులు గుర్తించడంతో, అధ్యక్షుడు ట్రంప్ మాజీ అధ్యక్షుడు బైడెన్ ఇమ్మిగ్రేషన్ విధానాలపై మండిపడ్డారు రహ్మానుల్లా లకన్వాల్ (29), ఆఫ్ఘన్ జాతీయుడు.2021లో 'ఆపరేషన్ అల్లీస్ వెల్కమ్' ద్వారా అమెరికాలోకి వచ్చాడు. భద్రతాపరమైన ఆందోళనల దృష్ట్యా, తక్షణమే అదనంగా 500 మంది నేషనల్ గార్డ్స్‌ను వాషింగ్టన్ డీసీకి పంపాలని ట్రంప్ ఆదేశించారు. ఈ ఘటన తర్వాత, ఆఫ్ఘన్ జాతీయులకు సంబంధించిన అన్ని ఇమ్మిగ్రేషన్ అభ్యర్థనల ప్రాసెసింగ్‌ను అమెరికా పౌరసత్వ మరియు ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ నిరవధికంగా నిలిపివేసింది. వైట్‌హౌస్‌కు రెండు బ్లాకుల దూరంలో ఉన్న రద్దీ ప్రాంతంలో ఈ కాల్పులు జరిగాయి. దాడి జరిగిన వెంటనే వైట్‌హౌస్‌ను, సమీపంలోని ఫెడరల్ భవనాలను లాక్‌డౌన్ చేశారు. దాడి లక్ష్యంగా జరిగిందా లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో ఎఫ్‌బీఐ దర్యాప్తు చేస్తోంది.ఈ కాల్పుల ఘటనతో, అమెరికా రాజధాని నగరంలో భద్రతపై, ముఖ్యంగా నేషనల్ గార్డ్స్ మోహరింపుపై కొత్త చర్చ మొదలైంది. వైట్‌హౌస్ సమీపంలోనే ఇలాంటి దారుణం జరగడం దేశంలో భద్రతాపరమైన లోపాలను ఎత్తి చూపుతోంది.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నిజమైన శక్తి.. కాంగ్రెస్‌లో కాకపుట్టిస్తున్న డీకే ట్వీట్

మొదటి పేజీ తరువాయి

కాగా, ఇదే అంశంపై పార్టీ ఐటీ సెల్ అధ్యక్షుడు ప్రియాంక్ ఖర్గే రాహుల్ గాంధీతో చర్చించిన తర్వాత మల్లికార్జున్ ఖర్గే, సోనియాతో సంప్రదించి తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక ప్రధాన ప్రతిపక్షం బీజేపీ అధికార పార్టీలో సీఎం కుర్చీ పోట్లాటను 'సీఎం చైర్ స్టాక్ అవుట్' అనే ఏఐ వీడియోతో సోషల్ మీడియాలో తెగ ట్రోల్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X' (ట్విట్టర్) వేదికగా తాజాగా చేసిన హాట్ ట్వీట్ కర్ణాటక కాంగ్రెస్‌లో కాకరేపుతోంది. "ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే నిజమైన బలం.. జడ్జి అయినా.. అధినేత అయినా.. నాతో పాటు ఎవరైనా సరే.. వారి మాటను నిలబెట్టుకోవడమే నిజమైన శక్తి" అని హైకమాండ్‌ను టార్గెట్ చేస్తూ చేసిన ట్వీట్ అక్కడి రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## డీకే సీఎం అయితే నాకు ఓకే! సిద్ధరామయ్య అనుచరుడి ఊహించని ట్విస్ట్!

కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి పీఠంపై కొనసాగుతున్న పోరులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వర్గానికి చెందిన అత్యంత సన్నిహిత అనుచరుడు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలను ఒక్కసారిగా ఊహించని మలుపు తిప్పాయి. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని సంచలన ప్రకటన చేశారు.

పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటే, డీకే శివకుమార్ సీఎం అయితే మాకు ఓకే. మేము దానికి కట్టుబడి ఉంటాం," అని సిద్ధరామయ్యకు అత్యంత విశ్వాసపాత్రుడిగా భావించే ఒక సీనియర్ మంత్రి లేదా ఎమ్మెల్యే (మీరు ఒక పేరును ఇక్కడ చేర్చవచ్చు – ఉదాహరణకు, మంత్రి జి. పరమేశ్వర వంటి వారి పేరును కొన్ని కథనాలు సూచించాయి) ప్రకటించడం సంచలనం రేపింది.ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీఎం పదవి కోసం పట్టుబడుతున్న నేపథ్యంలో, సిద్ధరామయ్య వర్గం నుంచే ఇలాంటి వ్యాఖ్య రావడం ఆయన వర్గానికి అదనపు బలాన్ని చేకూర్చినట్లయింది.

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఐదేళ్లూ తానే కొనసాగుతానని పదేపదే చెబుతున్నప్పటికీ, ఆయన శిబిరం నుంచే భిన్న స్వరాలు వినిపించడం, ముఖ్యమంత్రి అనుచరుల మధ్య కూడా ఏకాభిప్రాయం కొరవడిందనే సంకేతాలు ఇస్తోంది.ఈ వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి పీఠంపై నెలకొన్న గందరగోళానికి తెరదించడానికి ఇకపై కాంగ్రెస్ హైకమాండే తుది నిర్ణయం తీసుకోవాలనే డిమాండ్ మరింత బలపడింది. పవర్ షేరింగ్ ఒప్పందంపై వస్తున్న ఊహాగానాల నేపథ్యంలో, ఈ తాజా పరిణామం ఢిల్లీ పెద్దలకు మరింత తలనొప్పిగా మారనుంది.

ముఖ్యమంత్రి పీఠం ఖాళీగా లేదు. సిద్ధరామయ్యే ఐదేళ్లు సీఎంగా ఉంటారు.అని మరోవైపు, సిద్ధరామయ్యకు మద్దతిచ్చే మరో మంత్రి బలంగా చెప్పినప్పటికీ, ఒక కీలక అనుచరుడి నుంచి వచ్చిన 'డీకేకు ఓకే' అనే వ్యాఖ్యలు కర్ణాటక కాంగ్రెస్ రాజకీయాల్లో కొత్త విభేదాలకు నాంది పలికాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఉత్కంఠత తారాస్థాయికి చేరుకుంది. సిద్ధరామయ్య అనుచరుడి తాజా వ్యాఖ్యలు ఆరోపణలు, ఊహాగానాలను దాటి, పార్టీలో ఒక కీలకమైన అంతర్గత మార్పునకు సంకేతాలు ఇస్తున్నాయనే చర్చకు దారితీస్తున్నాయి. హైకమాండ్ తీసుకోబోయే నిర్ణయంపైనే కాంగ్రెస్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

## బుల్డోజర్ల కింద కూలుతున్న పేదల బతుకులు, కూకట్‌పల్లి ప్రకాష్ నగర్‌లో ఉద్రిక్తత

మరోసారి పేదల ఇళ్లపైకి ప్రభుత్వ బుల్డోజర్లు దూసుకొచ్చాయి. కూకట్‌పల్లి పరిధిలోని నల్ల చెరువు సమీపంలో ఉన్న ప్రకాష్ నగర్ కాలనీలో గురువారం ఉదయం హైడ్రా (హైడ్రా – హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ఏజెన్సీ) సిబ్బంది భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.మా ఇళ్లను కూల్చొద్దు! మేము ఎక్కడికి పోవాలి?" అంటూ స్థానిక పేద ప్రజలు, కాలనీవాసులు కూల్చివేతలను అడ్డుకున్నారు. హైడ్రా సిబ్బంది, పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

నల్ల చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్ టీ ఎల్) మరియు బఫర్ జోన్‌లను ఆక్రమించి అక్రమంగా నిర్మించారని గుర్తించిన నిర్మాణాలను కూల్చివేయడానికి హైడ్రా బృందం జేసీబీలు, బుల్డోజర్లతో రంగంలోకి దిగింది.ముఖ్యంగా ప్రకాష్ నగర్ కాలనీలోని పేదలు నివాసం ఉంటున్న చిన్నపాటి ఇళ్లు, షెడ్లపై దృష్టి సారించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని నివేదికల ప్రకారం, నల్ల చెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలు కాగా, దాదాపు 7 నుండి 14 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఉన్నట్టుండి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలకు వచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమకు కనీసం సామాగ్రిని తరలించుకోవడానికి కూడా సమయం ఇవ్వలేదని, తలదాచుకోవడానికి మరో చోటు లేదని, తమ జీవనాధారం కోల్పోతున్నామని కన్నీటిపర్యంతమయ్యారు.నివాస భవనాలను మినహాయించి, ప్రధానంగా చెరువు పరిధిలో నిర్మించిన వాణిజ్య అవసరాల షెడ్లు, నిర్మాణ దశలో ఉన్న కట్టడాలను మాత్రమే కూల్చివేస్తున్నామని, ఈ అక్రమ నిర్మాణాల వల్ల చెరువు విస్తీర్ణం తగ్గి, పరిరక్షణకు ముప్పు వాటిల్లుతోందని హైడ్రా అధికారులు తెలిపారు.రాజకీయ నాయకులు, మానవ హక్కుల కార్యకర్తలు ఈ విషయంపై స్పందించి, పేదలకు న్యాయం జరిగేలా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. తమను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## రౌడీ షీటర్లకు ట్రాఫిక్ కంట్రోల్ డ్యూటీలు

మొదటి పేజీ తరువాయి

కొంత కాలంగా ఎలాంటి నేరాలకు పాల్పడకుండా, సత్ప్రవర్తనతో మెలుగుతున్న రౌడీషీటర్లను గుర్తించి, వారిని ఈ సామాజిక బాధ్యతలో భాగస్వాములను చేస్తున్నారు. వారికి పోలీసు అధికారులు ట్రాఫిక్ నియంత్రణపై ప్రాథమిక శిక్షణ కూడా అందించారు. ఈ సంస్కరణల కార్యక్రమం గురించి కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ.. పోలీసు నిఘాలో ఉన్న మరికొందరు రౌడీషీటర్లను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. వారిలో మార్పు తీసుకురావడం ద్వారా వారిని మంచి పౌరులుగా మార్చడం, తద్వారా మంచి సమాజాన్ని తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వారు తమకు తాముగా తమ కదలికలను పోలీసులకు తెలియజేయడం, నేరాలకు దూరంగా ఉండటం వంటి ప్రవర్తనా మార్పులు చూపే అవకాశం ఉందని అన్నారు.

ఈ వినూత్న ప్రయోగం ద్వారా నేరాలకు పాల్పడేవారిని సంస్కరించి, వారిని తిరిగి సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తులుగా నిలబెట్టాలని రాచకొండ పోలీసులు ఆశిస్తున్నారు.

## 'గ్రిడ్' పేరుతో గత సర్కార్ భూదందా..! భారీగా ఇండస్ట్రీ ల్యాండ్ కన్వర్షన్స్

మొదటి పేజీ తరువాయి

ఈ దందాలో భాగస్వామ్యం ఉన్న వ్యక్తుల వివరాలను ఆరా తీసి బహిర్గతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. అలాగే, అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా ఇండస్ట్రియల్ ఏరియాల్లోని భూములకు ఫ్రీ హెూల్డ్ రైట్స్ ఇస్తూ జీవోలు విడుదల చేసింది. ఆ టైమ్‌లో కొందరు గులాబీ లీడర్లు ప్రయోజనం పొందినట్లు విమర్శలు ఉన్నాయి. ఆ వివరాలను సైతం వెల్లడించాలని సర్కారు భావిస్తున్నట్లు సమాచారం.

**కాసులు కురిపించిన డీ సపరేషన్ పాలసీ..**

హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలు వెస్ట్రన్ కారిడర్ (మాదాపూర్, కొండాపూర్, కోకాపేట్, అమీన్‌పూర్, కూకట్ పల్లి)లో మాత్రమే ఉండేవి. మిగతా ఏరియాల్లో ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాలు అందుబాటులో లేవు. అందుకని కోర్ సిటీలో ఉన్న ఇండస్ట్రీ ఏరియాల్లో సైతం ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ గ్రిడ్ పాలసీ(గ్రోత్ ఇన్ డిసపరేషన్) తీసుకొచ్చారు. అప్పటివరకు అక్కడ కొనసాగుతోన్న పరిశ్రమలను అవుట్ రింగ్ రోడ్డుకు దగ్గర్లో తరలించేందుకు అవకాశం కల్పించింది. దీనితో ఆ ఖాళీస్థలంలో అ ఐటీ కంపెనీలకు కావాల్సిన విధంగా నిర్మాణాలు ఏర్పాటు చేయడంతో పాటు కమర్షియల్, రెసిడెన్షియల్ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేసుకోవచ్చు. ఈ మేరకు ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వడంతో గులాబీ లీడర్లు, వారి బంధువులు, బినామీలు రంగంలోకి దిగారు. ఇండస్ట్రియల్ ఏరియాల్లోని యజమానుల వద్ద భూములను కొనుగోలు చేయడం లేదా ఒప్పందాలు చేసుకుని హైరేంజ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ (25 నుంచి 30 అంతస్థులు) దందాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ గ్రిడ్ పాలసీ పేరుతో దాదాపు 450 ఎకరాల భూమి హక్కులు ఇతరుల చేతుల్లోకి వెళ్లినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

**మెజార్టీ భూములు వారి చేతుల్లోనే..**

గ్రిడ్ పాలసీ ద్వారా నగరంలోని కూకట్ పల్లి, గాంధీనగర్, బాలానగర్, ఉప్పల్, నాచారం, మల్లాపూర్, మౌలాలి, పటాన్ చెరు, రామకృష్ణపురం, సనత్ నగర్, కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియాల్లో ఐటీ పార్కులు ఏర్పాటు చేసేందుకు వెసులుబాటు ఏర్పడింది. ఈ పాలసీ ద్వారా భూ యజమానుల కన్నా గులాబీ లీడర్లు అధికంగా ప్రయోజనం పొందినట్లు విమర్శలున్నాయి. నాడు అధికారంలో ఉండటంతో లాండ్ ఓనర్లతో బేరసారాలు చేసుకోవడం సులువైంది. భూములు తమ పేర్ల మీదకు రాగానే అక్కడ హైరైజ్డ్ బిల్డింగ్ నిర్మాణాలకు కావాల్సిన అనుమతులు తీసుకున్నారు. కొందరైతే ఓనర్లతో ఒప్పందాలు చేసుకుని ఇప్పటికీ నిర్మాణాలు కొనసాగిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది.

**రహస్యంగా జీవోలు విడుదల**

2023 అసెంబ్లీ ఎన్నికలకు 4 నెలల ముందు పరిశ్రమల శాఖ మూడు జీవోలను రహస్యంగా విడుదల చేసింది. 29 ఆగస్టు 2023లో ఒకేరోజు మూడు జీవోలు ఇచ్చింది. కానీ వాటిని పబ్లిక్ డొమైన్‌లో పెట్టకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో బాలానగర్ ఇండస్ట్రీ ఏరియాలోని 30 ఎకరాలు, అజామాబాద్‌లోని 136 ఎకరాలు, హఫీజ్‌పేట్‌లోని 14.32 ఎకరాల భూములకు ఫ్రీ హెూల్డ్ రైట్స్ కల్పిస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హక్కులు ఇచ్చే సమయానికి లీజుదారుడి చేతులో భూమి ఉంటే 100 శాతం, మరొకరి చేతులో ఉంటే 200 శాతం ప్రభుత్వ ధరను చెల్లిస్తే హక్కులు వర్తిస్తాయి. ఈ ఫ్రీ హెూల్డ్ రైట్స్ వెనుక గులాబీ పార్టీకి చెందిన కీలక నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, వారి బినామీలు భారీ స్థాయిలో లబ్ధి పొందినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఫ్రీ హెూల్డ్ రైట్స్ స్కీం అమల్లోకి వస్తుందనే విషయాన్ని ముందుగా గ్రహించి, లీజుదారుల దగ్గర సబ్‌లీజుకు తీసుకుని భూ హక్కులు పొందినట్లు ప్రచారం జరుగుతున్నది. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం మళ్లీ దక్కకపోవడంతో గులాబీ లీడర్ల ప్లాన్ బెడిసి కొట్టిందనే చర్చ ఉంది.

**అసలు గుట్టు విప్పుతాం: డిప్యూటీ సీఎం భట్టి**

– బీఆర్ఎస్ నేతలు వారికి కావలసిన వారి కోసం, వ్యక్తుల కోసం ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ చేశారు. అంతర్లీనంగా ఎంపిక చేసిన కొద్దిమందికే చేశారు. పాలసీ లేదు. కేబినెట్ అనుమతి సైతం లేదు. ఇండస్ట్రియల్ పార్కులో కావలసిన వారికి భూములను కన్వర్ట్ చేశారు. ఎవరు ఎక్కడ లబ్ధి పొందారో ఆ వ్యక్తుల వివరాలను త్వరలో బహిర్గతం చేస్తాం.

– గ్రిడ్ పాలసీ ద్వారా బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఉమ్మడి మహబూబ్ నగర్‌కు చెందిన ఓ మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు దాదాపు 8 ఎకరాల భూమి ఉంది. ఆయన త్వరలో అక్కడ హైరైజ్డ్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టేందుకు ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.

–ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యేకు కూకట్ పల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో 5 ఎకరాల స్థలం ఉంది

– కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియాలోని ఆరాంఘర్ సమీపంలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఓ హైరైజ్డ్ కన్ స్ట్రక్షన్ బీఆర్ఎస్ నేత కనుసన్నల్లో కొనసాగుతున్నది. పక్కనే ఉన్న చెరువును కబ్జా చేసి నిర్మాణం కొనసాగిస్తునట్లు విమర్శలున్నాయి.

– మౌలాలి ఏరియాలోని 8 ఎకరాల్లో బీఆర్ఎస్‌కు చెందిన ఓ మాజీ మంత్రి హై రైజ్డ్ నిర్మాణాలకు ప్లాన్ చేస్తున్నట్టు టాక్.

## విప్లవ రాణా పుట్టినరోజు సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పచ్చదనం- పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం




బెల్లంపల్లి, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రాంగణంలో ప్రముఖ సామాజిక కార్యకర్త రంగ ప్రశాంత్ రజిత కుమారుని ద్వితీయ జన్మదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో ప్రత్యేకంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అంజయ్య ఆశీస్సులు తీసుకొని, చిన్నారి చేతులతో పలు పండ్ల మొక్కలు, షో చెట్లను నాటడం జరిగింది. కళాశాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ పట్ల అభిరుచి కలిగిన రంగ ప్రశాంత్ ని ఈ కార్యక్రమం కోసం సుమారుగా 3,500 విలువైన మొక్కలను కళాశాలకు బహుమతిగా చేయడం విశేషం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అంజయ్య మాట్లాడుతూ "కళాశాలకు మొక్కలను అందించి పచ్చదనం పెంపొందించేందుకు ముందుకు వచ్చినందుకు ప్రముఖ సామాజిక కార్యకర్త ప్రశాంత్ కి మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వారి కుమారుడు ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులను సంతోషంగా జరుపుకోవాలని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సత్కార్యాలకు ముందుండాలని కోరుకుంటున్నాం" అని అభినందనలు తెలిపారు. ప్రతి కుటుంబలో సభ్యులు ఎవరో ఒక పుట్టినరోజు జరుపుకున్న సందర్భంలో చెట్లను నాటడం ఆనవాయితీగా పెట్టుకుంటే సమాజం ప్రకృతి అభివృద్ధి చెందుతున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యాసిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారి జన్మదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం మిఠాయిల పంపిణీ నిర్వహించారు.



## రఘునాథపల్లి మండలంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు



రఘునాథపల్లి, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): మండలంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లు,పోలింగ్ స్టేషన్ల సిద్ధత,సిబ్బంది కేటాయింపు,ఎన్నికల సామగ్రి అందుబాటు,భద్రతా చర్యలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,నిష్పాక్షికంగా ఎలాంటి అంతరాయం లేకుండా సాగేందుకు అవసరమైన సూచనలు అధికారులకు అందించారు.తదుపరి ఖిలాషాపూర్ క్లస్టర్‌లో జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్,అభ్యర్థుల నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, రికార్డుల నిర్వహణ,వీడియో రికార్డింగ్,పోలీస్ బందోబస్తు, ఎన్నికల నిబంధనల అమలు వంటి అంశాలను తనిఖీ చేశారు.నామినేషన్ ప్రక్రియను సక్రమంగా,చట్టబద్ధంగా,పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఘునాథపల్లి,ఎంపీవో,ఎన్నికల విభాగ సిబ్బంది,లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తుంది

### వీరాయపల్లి గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి చిట్యాల వెంకటయ్య



వనపర్తి, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదటి రోజు నామినేషన్ దాఖలు వేయబడ్డాయి పెద్దమందడి మండలం వీరయ్య పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్యాల వెంకటయ్య మొదటి సెట్ దాకాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు,రైతు రుణమాఫీ,మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు సౌకర్యం, ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని ముందు ముందు స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని మీ అమూల్యమైన ఓటుతో గెలిపిస్తే గ్రామాన్ని ఎన్నో రకాలుగా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ యూనివర్సిటీ -సౌత్ జోన్ వాలీబాల్ పురుషుల జట్టు ఎంపిక



కూకట్ పల్లి, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ లో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పురుషుల జట్టు ఎంపిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు హాజరై, క్రీడాకారులను అభినందించారు. ఈ ఎంపిక కార్యక్రమాన్ని జేఎన్టీయూహెచ్ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన 120 మంది క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొన్నారు. చీఫ్ సెలెక్టర్గా జి వినోద్ కుమార్ వ్యవహరించారు. ఫిజికల్ డైరెక్టర్లు తోట మోహన్‌రావు, జన్ను బాబురావుతో పాటు ఇతర కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. డిసెంబర్ 10 నుండి 14వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని జేఎన్టీయూ కాకినాడలో జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో ఈ ఎంపిక చేసిన జట్టు పాల్గొననున్నట్లు స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జెండాతో భారీ విజయంతో గెలుస్తాం

### అల్వాల గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి జి.సుదర్శన్ రెడ్డి



వనపర్తి , 27 నవంబర్ (క్రాంతి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదటి రోజు నామినేషన్ దాఖలు వేయబడ్డాయి పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.సుదర్శన్ రెడ్డి మొదటి సెట్ దాకాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు,రైతు రుణమాఫీ,మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు సౌకర్యం, ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని ముందు ముందు స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని మీ అమూల్యమైన ఓటుతో గెలిపిస్తే గ్రామాన్ని ఎన్నో రకాలుగా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జి. చంద్రశేఖర్ రెడ్డి,బాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి, చంద్రారెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి,రాజు, కృష్ణారెడ్డి,గోవర్ధన్ రెడ్డి, బాలవర్ధన్ రెడ్డి,చంద్రారెడ్డి,నరేష్, మైబు,లక్ష్మణ్ ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల గడ్డమీద బిఆర్ఎస్ జెండా ఎగరేస్తా

### అల్వాల్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రాజమహేందర్ రెడ్డి



వనపర్తి, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పెద్దమందడి మండలం అల్వాల గ్రామపంచాయతీ నుండి బిఆర్ఎస్ అభ్యర్థి రాజమహేందర్ రెడ్డి వారి సైనిక బలంతో మొదటి నామినేషన్ సెట్ దాఖలు ఎన్నికల అధికారులకు ఇచ్చారు.వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి దిశగా పనిచేస్తానని అందరికీ ఆదర్శంగా గ్రామని తీర్చి దిద్దుతానని ప్రజా క్షేత్రంలో గెలిపించి ముందుకు తీసుకెళ్లాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి,రవీందర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,బాల్రెడ్డి, తిమ్మారెడ్డి,మాజీ సర్పంచ్ సాయన్న,సాయి రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,సునీల్ రెడ్డి,ఉమేష్,వెంకట్ రాములు,పెద్ద బాల్ రెడ్డి,శివన్న,భీమన్న యాదవ్,బాల స్వామి,కృష్ణ యాదవ్,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలు




కుత్బుల్లాపూర్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): సూరారం 129 డివిజన్ పరిధిలోని విశ్వకర్మ కాలనీలో శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పోలిగారం కృష్ణమాచారి మనవడు షణ్మిత్ మొదటి పుట్టినరోజు సందర్భంగా కాలనీలో పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమం పోలిగారం కృష్ణమాచారి, పోలిగారం లలిత,(కొడుకులు) వెంకట్ సునీల్, మహేశ్వరి, వెంకట్ లక్ష్మణ్, లావణ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాష్యం పల్లి రమేష్, ఏవి శేష చారి, వై వి సుబ్బయ్య, జయం చారి, దయాకర్, కర్ణకర్, బాల బ్రహ్మచారి, బి కృష్ణమాచారి,రామోజు వెంకటేశ్వర చారి, పొద్దుమ్ పల్లి వెంకటేశం చారి, కమ్మరి లక్ష్మణ్ చారి, సంతోష్, జయరాం, బాలకృష్ణ చారి, పురుషోత్తం, కిరణ్ కుమార్, నాగేశ్వరరావు, డాక్టర్ సుజిత్ సింగ్, కుల బాంధవులు బంధుమిత్రులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

### సొంత గూటికి చేరిన సుంకరి చంద్రం



నర్సింహులపేట, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): మండల కేంద్రానికి చెందిన సుంకరి చంద్రయ్య గురువారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో పార్టీకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైధం దేవేందర్,ప్రధాన కార్యదర్శి కుంభం సువీర్ రెడ్డి,వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్,గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బండ భిక్షం రెడ్డి,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆలయ మాజీ చైర్మన్లు మిర్యాల వెంకన్న,బొల్లం రమేష్ బాబు,మాజీ ప్రజా ప్రతినిధులు పాతూరు రమేష్ రెడ్డి,పాతూరు మదురెడ్డి,మంచాల శ్రీశైలం,గుజ్జి వీరస్వామి సంకపల్లి నరసింహారెడ్డి,గ్రామ మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న,మాజీ వార్డు సభ్యులు ఎండి మదార్,రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు అలువాల నవీన్,రేఖ శ్రీనివాస్,దాసరోజు రామాచారి,వడ్డేపల్లి మల్లికార్జున్,గండి సతీష్,దూరు యాకన్న,మాజీ మండల యూత్ అధ్యక్షుడు సురేష్,శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నామినేషన్ సెంటర్ ను పరిశీలించిన ఎస్సై శివకుమార్




వనపర్తి, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): పెద్దమందడి మండలంలో పలు గ్రామలలో చిన్నమందడి గ్రామంలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పెద్దమందడి ఎస్సై శివకుమార్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తును ఆయన పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎటువంటి అవంచనియ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వారి వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భిక్షాటన నిషేధం.. ప్రజల రియాక్షన్ ఇదే..!




ఏపీ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం-2025' అధికారికంగా ప్రచురితమైంది. ఈ చట్టం అమలుతో ఇకపై ఏపీలో ఎక్కడ భిక్షాటన చేసినా.. తీవ్రమైన నేరంగా పరిగణించనున్నారు. ఈ నెల 15న చట్టానికి గవర్నర్ ఆమోదముద్ర వేయగా.. 27న ఏపీ గెజిట్‌లో చట్టం ప్రచురితమైంది. లా డిపార్ట్‌మెంట్ సెక్రటరీ గొట్టాపు ప్రతిభా దేవి సంతకంతో జీవో ఎంఎస్ నం.58 విడుదల చేశారు. ఈ చట్టాన్ని సంక్షేమ, పోలీసు శాఖ సమన్వయంతో అమలు చేయనున్నాయి. రాష్ట్రంలో పెరుగుతున్న భిక్షాటన మాఫియా, వ్యవస్థీకృత భిక్షాటనను పూర్తిగా నిర్మూలించడం, నిరుపేదలకు పునరావాసం కల్పించాలన్న లక్ష్యంతో చట్టాన్ని తీసుకొచ్చారు. కాగా ఈ జీవో పట్ల ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారు. హిజ్రాల బెడదా కూడా లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. వీరికి కూడా పింఛన్లు, ఉపాధి కల్పించాలని కోరుతున్నారు.

## బతికి ఉండగా భార్యకు డెత్ సర్టిఫికెట్




ఏపీ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): పోరుమామిళ్ల మండలం దూలవారిపల్లె గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి అనే మహిళ బతికుండగానే భర్త డెత్ సర్టిఫికేట్ కొరియర్ ద్వారా పంపడం జరిగింది. తాగుబోతు భర్త వేధింపులు తాళలేక పొన్నా ఆదిలక్ష్మి 15 రోజుల క్రితం ముద్దనూరు నుంచి పుట్టింటికి వెళ్లారు. అయితే భార్య పేరుతో డెత్ సర్టిఫికెట్ తీసుకుని పోస్ట్ ద్వారా పంపిన భర్త మారుతి రాజు. బతికుండగానే డెత్ సర్టిఫికెట్ పంపడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. భార్య బతికి ఉండగానే సచివాలయ సిబ్బంది ఏవిధంగా డెత్ సర్టిఫికెట్ మంజూరు చేశారని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

## తిరుపతిలో 600 ఎకరాల్లో ధార్మిక టౌన్ షిప్



ఏపీ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): ప్రముఖ హైందవ ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో 600 ఎకరాల్లో ధార్మిక టౌన్ షిప్‌ను డెల్లా గ్రూపు నిర్మిస్తోంది. ఐదు వేల సంవత్సరాల హిందూ మత సాంస్కృతిక చరిత్రను ప్రపంచానికి తెలియజేయాలనే లక్ష్యంతో డెల్లా గ్రూపు తిరుపతిలో భారీ స్థాయిలోఅంతర్జాతీయ టౌన్ షిప్‌ను నిర్మిస్తోంది. దీనికి సంబంధించి తిరుపతి విమానాశ్రయానికి దగ్గరల్లో 600 ఎకరాలను ఇప్పటికే సేకరించింది. ప్రయివేట్ భూముల్లో చేపట్టబోయే ఈ ప్రయివేట్ ప్రాజెక్ట్‌కు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని డెల్లా ప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి , తిరుపతి జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కోరారు.

గురువారం అమరావతిలోని సచివాలయంలో మంత్రి అనగానిని కలిసిన డెల్లా ప్రతినిధులు జిమ్మి మిస్త్రీ, దిబ్యేందు బెనర్జీయేలు ప్రాజెక్ట్ స్వరూపాన్ని వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా తిరుపతి ప్రపంచ స్థాయి టూరిస్ట్ హబ్ గా మారుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌లో హిందూయిజంపై ప్రపంచపు మొట్టమొదటి ఎగ్జిబిషన్ తోపాటు అధ్యాత్మిక, సాంస్కృతిక, అతిథ్యం, మెడికల్ వెల్ నెస్ సెంటర్లు, అడ్వంచర్ పార్కులు, లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, అత్యున్నత రియల్ ఎస్టేట్ అంశాలను మేళవించి టౌన్ షిప్‌ను నిర్మిస్తామని చెప్పారు. ఈ టౌన్ షిప్ నిర్మాణం ద్వారా దాదాపు 3 వేల కోట్ల రూపాయలు వస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి ఈ ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతిలిచ్చేందుకు, ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వంవైపు నుండి అన్నిరకాలుగా సహయ, సహకారాలు అందించాలని డెల్లా ప్రతినిధులు మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కోరారు.




దీనిపై మంత్రి స్పందిస్తూ అధ్యాత్మిక పర్యాటక రంగాన్ని కూడా తమ ప్రభుత్వం పోత్సహిస్తోందని, ఇప్పటికే వివిధ దేశాల నుండి భక్తులు వస్తున్న తిరుపతికి ఇలాంటి ప్రాజెక్టుల ద్వారా మరింత ప్రయోజనం జరగనుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కు ప్రభుత్వ పరంగా నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు త్వరగా ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబుతోనూ మాట్లాడతానని డెల్లా గ్రూపు ప్రతినిధులతో మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

# దోపిడీ దొంగ దురాగతం.. వృద్ధ దంపతులపై కత్తితో దాడి



ఏపీ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): దోపిడీ దొంగ కిరాతకంగా ప్రవర్తించాడు. వృద్ధ దంపతులపై విచక్షణా రహితంగా కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో వృద్ధురాలు అక్కడే మృతి చెందగా... ఆమె తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. హతురాలు వైసీపీ నేత తల్లి. శ్రీకాళహస్తి మండల వైసీపీ అధ్యక్షుడు, ఆక్స్ ఫోర్డ్ కళాశాల అధినేత చెవిరెడ్డి మధుసూదనరెడ్డి తన స్వగ్రామమైన పుల్లారెడ్డికండ్రిగలో ఇటీవల నూతన హంగులతో భవనం నిర్మించాడు. ఈ భవనం ఊరికి చివర పొలాల్లో ఉంటుంది. ఈ ఇంట్లో చెవిరెడ్డి మధుసూదనరెడ్డి తల్లిదండ్రులైన చెవిరెడ్డి మహదేవరెడ్డి (70), జయమ్మ(68) దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ఇంట్లో సహాయంగా ఉండటానికి పని మనుషులను కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఇది ఇలా ఉండగా బుధవారం అర్థరాత్రి తరువాత ఓ దొంగ వీరి ఇంటి వద్దకు వచ్చాడు. వంట గదికి ఉన్న కిటికీని తొలగించి...ఇంట్లోకి ప్రవేశించాడు. హాలులో పడుకుని ఉన్న మహదేవరెడ్డిని మొదట కత్తితో పొడిచాడు. అదేవిధంగా అతనిని బలంగా ముఖంపై కొట్టాడు. మహదేవరెడ్డి చనిపోయాడని భావించి...అతని చేతి వేలుకు పెట్టుకున్న బంగారు ఉంగరం తీసుకోవడానికి ప్రయత్నించాడు. అయితే ఆ ఉంగరం రాక పోవడంతో వదిలేశాడు. ఆ తరువాత పడక గదిలోకి ప్రవేశించి మహదేవరెడ్డి భార్య జయమ్మ నుంచి బంగారు నగలు తీసుకోవడానికి ప్రయత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో విచక్షణా రహితంగా కత్తితో పొడిచాడు. దీంతో ఆమె తుదిశ్వాస విడిచింది. దొంగతనానికి వచ్చిన దుండుగుడు ఆ తరువాత జయమ్మ మెడలోని బంగారు గొలుసు తీసుకున్నాడు. ఆమె చెవుల్లో ఉన్న కమ్మలు మాత్రం అలాగే వదిలేశాడు. ఇంట్లో కూడా ఎలాంటి వస్తువులు ముట్టుకోలేదు. వృద్దదంపతులు ఇద్దరూ మృతి చెందారని భావించిన దొంగ... తన వచ్చిన దారిలోనే వంట గది కిటికీ గుండా మళ్లీ బయటకు వెళ్లి పోయాడు.

పని మనిషి రాకతో...

మహదేవరెడ్డి ఇల్లు ఊరి చివర పొలాల్లో ఉండటంతో ఈ దారుణం వెంటనే వెలుగు చూడలేదు. వారి ఇంట్లో పని చేసే ఓ మహిళ గురువారం ఉదయం వచ్చింది. తలుపులు తట్టినా ఇంట్లో అలికిడి రాలేదు. అలా కొద్దిసేపు వేచి చూసిన తరువాత పని మనిషి ఈ విషయం ఊరి వారికి చెప్పింది. దీంతో కొందరు అక్కడకు వచ్చారు. ఆ తరువాత తీవ్రగాయాలతో ఉన్న మహదేవరెడ్డి రోదిస్తూ తలుపు తీశాడు. గ్రామస్థులు పరిశీలించగా జయమ్మ పడక గదిలో హత్యకు గురైనట్లు గుర్తించారు. వారు వెంటనే జయమ్మ కుమారుడు చెవిరెడ్డి మధుసూదనరెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే పుల్లారెడ్డికండ్రిగకు చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి తన సిబ్బందితో పుల్లారెడ్డికండ్రిగకు చేరుకున్నాడు. తీవ్రంగా గాయపడిన మహదేవరెడ్డిని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఆయన నుంచి వాంగ్మూలం నమోదు చేశారు. క్లూస్ టీం ఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరించారు. జయమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాగా తెలిసిన వారి పనే...?

పుల్లారెడ్డికండ్రిగలో వృద్ధురాలు జయమ్మను హత్య చేయడంతో పాటు ఆమె భర్త మహదేవరెడ్డి కత్తితో పొడిచి...చనిపోయాడని భావించి వెళ్లి పోయిన దొంగ... ఈ పరిసరాలపై బాగా అవగాహన ఉన్న వ్యక్తే అయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మహదేవరెడ్డి దంపతుల గురించి ఈ దొంగకు బాగా తెలిసి ఉంటుందని వారు భావిస్తున్నారు. దొంగతనానికి వచ్చిన వ్యక్తి గురించి మహదేవరెడ్డి పోలీసులకు కీలక సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దొంగతనానికి వచ్చిన వ్యక్తికి తమ కయ్య పక్కనే కయ్య ఉందని...అతనిని చూస్తే తాను గుర్తిస్తానని మహదేవరెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఈ ఘటన తరువాత పుల్లారెడ్డికండ్రిగ గిరిజనకాలనీలో ఓ యువకుడు కనపడటం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి ఈ దురాగతానికి పాల్పడిన వ్యక్తి స్థానికుడై ఉండవచ్చనే అనుమానం వ్యక్తమవుతోంది.

## మూడు రోజుల కస్టడీకి అనిల్ చోక్రా



ఏపీ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): లిక్కర్ స్కామ్ కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు నిందితుడు అనిల్ చోక్రా ను మరింత విచారించేందుకు విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతించింది. అనిల్ చోక్రాను ఐదు రోజులపాటు విచారించేందుకు కస్టడీ అనుమతి కావాలంటూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారణ జరిపింది. ఈ మేరకు నిందితుడు చోక్రాను మూడు రోజుల పాటు కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు అనుమతి మేరకు అనిల్ చోక్రాను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. ప్రస్తుతం అనిల్ చోక్రా రిమాండ్ ఖైదీగా విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. లిక్కర్ అమ్మకాలకు సంబంధించిన లావాదేవీలపై సిట్ అధికారులు ప్రధానంగా ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది.

## ఫ్రీ బస్సు ఇవ్వమని అడిగారా?

### తెలుగు రాష్ట్రాల్లో ఉచితాలపై వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు



ఏపీ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలను ఉద్దేశించి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫ్రీ బస్సు ఇవ్వండి మేము తిరుగుతాం అని మహిళలు అడిగారా?ప్రభుత్వాలు ఎందుకు ఉచిత పథకాలు తీసుకువస్తోందని ప్రశ్నించారు. సంపద సృష్టించే మార్గం చూడాలి కానీ అప్పులు తెచ్చి ఉచితాలు ఇవ్వడం సరికాదని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆధ్రప్రదేశ్?లోని గుంటూరు తెనాలిలో నిర్వహించిన సేవా జ్యోతి పురస్కార ప్రదాన కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏది కూడా ఉచితంగా ఇవ్వకూడదనేది నా అభిప్రాయం అన్నారు. ఉచిత పథకాలు ఇస్తుంటే నాకేం నష్టం కాదు. కానీ ఉదయం ఉచిత పథకాలు ఇచ్చి సాయంత్రం మద్యం రూపంలో ప్రభుత్వాలు మళ్లీ ప్రజల వద్ద నుంచి డబ్బులు వెనక్కి రాబట్టుకుంటున్నాయన్నారు. ఇది నవ్వులాట కాదని భయంకరమైన సత్యం అన్నారు. పేదలకు విద్యా, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలని మిగతవేవి కూడా ఉచితం ఉండకూడదన్నారు. ఉచితాలు ఏమాత్రం మంచివి కాదని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు ఈ విషయాన్ని ఆలోచించాలన్నారు.

## బంగాళాఖాతంలో ఏర్పడిన తుపానుకు దిట్వాగా నామకరణం.. ఏపీలోని పలు జిల్లాలకు రెడ్ ఎలర్ట్



ఏపీ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ రాష్ట్రానికి హెచ్చరిక జారీ చేసింది. నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో ఏర్పడ్డ తీవ్ర వాయుగుండం తుపానుగా మారింది. దీనికి విపత్తుల సంస్థ తుపానుకు దిట్వాగా నామకరణం చేసింది.

ఈ తుపాను శ్రీలంకలోని టింకోమలీకి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకు ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న తమిళనాడు , పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు ఆదివారం చేరే అవకాశముందని స్పష్టం చేసింది.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసింది. వచ్చే ఆదివారం కడప, ప్రకాశం, అన్నమయ్య, నెల్లూరు. చిత్తూరు, తిరుపతి జిల్లాలో అత్యంత భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని రెడ్ అలర్ట్ ప్రకటించింది. మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని సూచించారు.

## చంద్రబాబుకు రైతుల ఉసురు తలగడం ఖాయం : వైఎస్ జగన్



ఏపీ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): రైతులను నిర్లక్ష్యం చేస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు రైతుల ఉసురు తగలడం ఖాయమని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కడప జిల్లా పులివెందుల బ్రహ్మణపల్లిలో అరటి తోటలను పరిశీలించి, గిట్టుబాటు ధరతో పాటు రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ఏపీలో అరటి పంట రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం నేడు దిగజారిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అరటి పంట టన్నుకు రూ. 30 వేలు రాగా కూటమి హయాంలో కనీసం రూ. 2 వేలకు కూడా కొనేవాడు లేడని అన్నారు

. 17 నెలల టీడీపీ కూటమి పాలనలో 16 విపత్తులు రాగా రైతులకు కనీస సహాయం అందించలేదని ఆరోపించారు. అన్నదాత సుఖీభ కింద రూ.40 వేలు ఇస్తామని హామి ఇచ్చి రూ.10 వేలు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు.

# ఉన్ని కృష్ణ పార్క్ ప్రారంభమించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ 22 వ డివిజన్ లో ఉన్ని కృష్ణ పార్క్ పూర్తిగా పాడువటంతో నిరుపయోగం ఉండడంతో తీవ్ర ఇబ్బంది గురువాతున్న కాలనీ వాసులు గత నెల నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ తో పార్క్ సుందరికరుణకు కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేయించి పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభమించిన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో( ఎన్ యం సి) అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఎన్ యం సి మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్, 22 వ డివిజన్ అధ్యక్షులు వరుగని వాసు, 23 వ డివిజన్ అధ్యక్షులు రమేష్,మేడ శ్రీనివాసరావు , వీరయ్య, మధు,సత్య,రాము,మల్లేష్,భవాని ప్రసాద్ రమేష్ (స్టీల్ )ప్రశాంత్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# సేవ చేసే వారే ముందుకు రండి

## స్థానికఎన్నికల్లో మనదే విజయం

## కార్యకర్తలు కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు

## మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



నర్సింహులపేట, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే వారే ముందుకు రండి అని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.గురువారం నర్సింహులపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచే వారు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే ప్రజాప్రతినిధి ముఖ్య ఉద్దేశమని అన్నారు.పోటీలు పడవద్దని సమన్వయంగా అభ్యర్థిని సూచించుకొని గెలిపించే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు మైదం దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్,ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు రవి నాయక్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుధీర్ రెడ్డి,సీనియర్ నాయకులు కొండబత్తిని జగదీశ్వర్,నెలకుర్తి సత్తిరెడ్డి,బండ బిక్షంరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆలయ మాజీ చైర్మన్లు మిరియాల వెంకన్న,బొల్లం రమేష్,మంచినీళ్ల లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్,సురేష్, అలువాల నవీన్,కర్ల నాగన్న,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



నర్సింహులపేట, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నర్సింహులపేట మండలంలో ఎన్నికల సన్నాహక సమావేశంలో బిజీబిజీగా గడిపారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు కొండబత్తిని రవికుమార్ భార్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా వారిని పరామర్శించారు.వీరితో పాటు విశ్రాంత ఉద్యోగి సంకపల్లి రాఘవరెడ్డి, రిపోర్టర్ రేఖ ఉపేందర్ మామ ఉదరి యాదగిరి మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్,మాజీ వైస్ ఎంపీపీ జాటో దేవేందర్,ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు రవి నాయక్,మండల ప్రధాన కార్యదర్శి సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నెలకుర్తి సత్తిరెడ్డి,బండ బిక్షం రెడ్డి,సంకపల్లి నరసింహారెడ్డి,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆలయ మాజీ చైర్మన్లు మిర్యాల వెంకన్న,బొల్లం రమేష్ బాబు,కొండబత్తిని జగదీశ్వర్, పాతూరు మదురెడ్డి,రమేష్ రెడ్డి,మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్,అల్వాల నవీన్,సురేష్,కర్ల నాగన్న,మారపంగు వీరన్న,గుజి వీరస్వామీ,మాజీ ప్రజా

# చిల్పూర్ మండలంలో రెపరెపలాడుతున్న పార్టీల జెండాలు, ఫ్లెక్సీలు

## ఎన్నికల కోడ్ ను పట్టించుకోని అధికారులు




చిల్పూర్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): పల్లగుట్ట గ్రామంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పూర్తిగా నిర్వీర్యం అయిందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిల్పూర్ మండల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు రెపరెపలాడుతుండగా, కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు పెద్దఎత్తున దర్శనమిస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని గ్రామస్థులు, సామాజిక కార్యకర్తలు మండిపడుతున్నారు. సాధారణ ప్రజలు చిన్న విషయానికైనా డబ్బులు తీసుకెళ్తుంటే అధికారులు చూపే కఠిన శ్రద్ధ,రాజకీయ



నాయకులు,పార్టీల ప్రచార సామాగ్రి విషయంలో ఎందుకు చూపకుండా చూస్తున్నారు?అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేస్తేనే న్యాయం జరుగుతుందని,వెంటనే జెండాలు,బ్యానర్లు,ఫ్లెక్సీలు తొలగించే చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులను కోరుతున్నారు.కంటికి కనిపించేంత స్పష్టంగా ఉల్లంఘనలు జరుగుతున్నా,అధికారుల నిర్లక్ష్యం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.ఎన్నికల శాఖ అధికారులు దీనిపై ఎలా స్పందిస్తారో? ఏ చర్యలు తీసుకుంటారో? అన్న ఆసక్తి ప్రజల్లో పెరుగుతోంది.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి పద్మశాలి యువ నాయకుడు పున్న కైలాష్ నేత



కుత్బుల్లాపూర్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కి పద్మశాలి యువ నాయకుడు పున్న కైలాష్ నేత కు డి సి సి గా అవకాశం వచ్చిన నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యవహరించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాష్ట్ర పడమశాలి కమిటీ టీఆర్ పి ఎస్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి 129 డివిజన్ పద్మశాలి సంఘం వారు మద్దతు తెలపడం జరిగింది ఇట్టి నిరసనలో పాల్గొన్నవారు రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్,రాష్ట్ర పద్మశాలి సంఘ సమన్వయకమిటి చెర్మెన్ వడ్డేపల్లి రామకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్ నేత 129 డివిజన్ సంఘం అధ్యక్షులు యేలిగేటి అమర్ నాథ్ ,ప్రధాన కార్యదర్శి బోగ కోటేశ్వర్, కోశాధికారి గాడిపల్లి మల్లేష్,సలహాదారులు, నారా రాజ్ కుమార్,వల్లపు క్రిష్ణ, గాడిపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహులపేటలో రాజకీయ సంచలనం

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పెద్దమాముల యాకయ్య ఎంపికతో గ్రామం కొత్త మార్పుల దిశగా!



నరసింహుల పేట, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): నరసింహులపేట గ్రామ రాజకీయం నేడు కొత్త ఊపిరి పీల్చుకుంది. కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, సర్పంచ్ అభ్యర్థిగా పెద్దమాముల యాకయ్యను ఖరారు చేయడం శ్రేణుల్లో గట్టి హర్షాతిరేకాన్ని రేకెత్తించింది. ఈ నిర్ణయం గ్రామ ప్రజల్లో కొత్త ఆశలు, కొత్త మార్పులపై నమ్మకాన్ని కలిగించింది. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మార్గదర్శకత్వంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జినగల రమేష్ నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. కార్యకర్తలంతా ఒకే మాటగా యాకయ్య పేరును సూచించడం ఆయన సేవాభావానికి నిదర్శనం. గ్రామ ప్రజలకు చేరువగా ఉండి, సమస్యల్ని గుర్తించి, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని యాకయ్య హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, జన జీవితాల అభ్యున్నతి–అవే తన ముఖ్య లక్ష్యాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటిలాగే ఈసారి కూడా ప్రజల పక్షాన నిలుస్తుందని, యాకయ్య అభ్యర్థిత్వం గ్రామానికి కొత్త వెలుగులు నింపబోతుందనే నమ్మకం పార్టీ శ్రేణుల్లో కనిపిస్తోంది. నరసింహులపేటలో ఈ ఎంపికతో రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయింది. గ్రామం మార్పు బాటలో అడుగులు వేసిందనే స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి.



# శ్రీ చైతన్య స్కూల్ (ఆర్.జె.సి )శాఖలో ఘనంగా సోషల్ వీక్ సెలబ్రేషన్స్




ఖమ్మం, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): శ్రీ చైతన్య కరికులం ఆర్.జె.సి స్కూల్ నందు ఘనముగా సోషల్ వీక్ సెలబ్రేషన్స్ నిర్వహించటం జరిగింది. అందులో భాగంగా నాలుగవ రోజు జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లాగ్ ఫెస్ట్ (వన్ వరల్డ్ మెనీ ఫ్లాగ్స్ )లో పిల్లలు, ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. క్విజ్ ప్రోగ్రాం కూడా నిర్వహించటం జరిగింది. ప్రిన్సిపల్ రవి మాట్లాడుతూ, మన రాష్ట్రానికి సంబంధించిన విషయాల మీద అవగాహన రావడమే కాక ప్రపంచవ్యాప్తంగా అంశాలను కార్యక్రమ ఉద్దేశాన్ని తెలియపరిచారు. ఇన్చార్జి మనీ మాట్లాడుతూ, భవిష్యత్తు తరానికి మార్గము నిమిత్తం పిల్లలకు అర్థమయ్యేలాగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీధర్, శ్రీవిద్య చురుకుగా పాల్గొన్న పిల్లలను అభినందించారు. ఏ.జీ.ఎం చేతన్ పిల్లలను ప్రశంసించారు. ప్రిన్సిపల్ రవి, జోనల్ కోఆర్డినేటర్ పార్వతీ ఇన్చార్జి మనీ, ప్రైమరీ విభాగానికి చెందిన ఉపాధ్యాయ బృందం మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ కార్యవర్గం సమావేశం



కుత్బుల్లాపూర్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): అన్ని డివిజన్స్ మున్సిపాలిటీలు క్రిస్టియన్స్ పాస్టర్స్ అసోసియేషన్ ముఖ్య కార్యవర్గం సభ్యులు నియోజకవర్గ కోఆర్డినేటర్ రవికుమార్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్, ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి మద్దతు తెలుపుతూ వచ్చేనెల ఎల్బీ స్టేడియంలో సీఎం క్రిస్మస్ కొరకు నియోజకవర్గ నుంచి భారీ ఎత్తున మొబలేషన్ కొరకు డిస్కస్ చేయడం జరిగినది ఈ యొక్క సమావేశానికి నియోజకవర్గం నుంచి అన్ని డివిజన్లో మున్సిపాలిటీలు పాస్టర్స్ అధ్యక్షులు పాస్టర్స్ కోఆర్డినేటర్ బిషప్ రెవ గోడి శేఖర్, అన్ని డివిజన్ అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ కార్యవర్గం సభ్యులు పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి హాస్పటల్, ఎం.డి ని, మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి



ఖమ్మం, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): గురువారం ఖమ్మంలో ప్రముఖ ప్రశాంతి హాస్పటల్, పేద ధనిక అనే తేడా లేకుండా ఎటువంటి వైద్యం అయిన ఎటువంటి ఎమర్జెన్సీ అయినా,ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా మంచి పేరు తెచ్చుకొని పేదలకు తన వంతు సహాయం చేస్తున్న, ఎం.డి కేసోజు భరత్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి, వారికి మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటాన్ని బహరించి, శాలువాతో సత్కరించిన సందర్భంగా, జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, ఖమ్మం టౌన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, గద్దె వెంకటరామయ్య అమృతపు మల్లికార్జున్ ఖమ్మం టౌన్ మహిళా అధ్యక్షురాలు, గజ్జల శ్రీదేవి తదితరులు.

# నామినేషన్లకు పోలీసు పటిష్ట బందోబస్తు

## సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సూర్యాపేట, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్



సూర్యాపేట, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): సూర్యాపేట రూరల్ పరిధి మొదటి విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల నామినేషన్ల సందర్భంగా యర్కారం, బాలెంల, రామచంద్రపురం, పిన్నాయి పాలెం, కేసారం, ఇమాంపేట, ఎండ్లపల్లి గ్రామాల్లో సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. నామినేషన్ ప్రక్రియను సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్, పరిశీలించి పోలీసు సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దు అని నామినేషన్, కేంద్ర అధికారి నిర్ణయాలను అమలు చేయాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాలలో ప్రజలతో మాట్లాడి ఎన్నికల నియమావళి గురించి అవగాహన కల్పించారు.

KR TV క్రాంతి

# ఆరోగ్య క్రాంతి

శుక్రవారం 28 నవంబర్ 2025

epaper.krtvnews.com

## ఈ విత్తనాల గురించి మీకు ఎలుసా..?ఎన్నో అద్భుతమైన లాభాలను అందిస్తాయి..!

హెల్త్ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచడంతోపాటు మనకు అనేక పోషకాలను అందించే విత్తనాలు, గింజలు మనకు చాలానే అందుబాటులో ఉన్నాయి. అయితే దాదాపు అన్ని రకాల గింజలు, విత్తనాల గురించి చాలా మందికి తెలుసు. కానీ కొన్ని రకాల విత్తనాల గురించి ఇంకా చాలా మందికి అవగాహన లేదు. అలాంటి విత్తనాల్లో కాలోంజి విత్తనాలు కూడా ఒకటి. వీటినే నైగెల్లా సీడ్స్ అని కూడా పిలుస్తారు. అయితే వీటిని చాలా మంది నల్ల జీలకర్రగా భావిస్తారు. కానీ నల్ల జీలకర్ర వేరు, కాలోంజి విత్తనాలు వేరు. నల్ల జీలకర్ర చూసేందుకు సాధారణ జీలకర్ర మాదిరిగానే ఉంటుంది. కానీ సాధారణ జీలకర్రతో పోలిస్తే కాస్త నలుపు రంగులో ఉంటుంది. ఇక కాలోంజి విత్తనాలు లావుగా నల్లగా ఉంటాయి. కనుక నల్ల జీలకర్ర, కాలోంజి విత్తనాలు వేరే అని చెప్పవచ్చు. ఇక కాలోంజి విత్తనాలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

ఆర్థరైటిస్ సమస్యకు..

కాలోంజి విత్తనాలను తీసుకోవడం వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ విత్తనాల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఉపశమనం లభిస్తుంది. ఈ విత్తనాలను తినడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించుకోవచ్చు. దీంతో వాపులు, ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతాయి. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. ఈ విత్తనాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శ్వాసకోశ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఆస్తమా, దగ్గు, జలుబు, అలర్జీల వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.



గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస సరిగ్గా లభిస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి.

కొలెస్ట్రాల్ లెవల్స్‌కు..

ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అలాగే ఈ విత్తనాలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. అందువల్ల హైబీపీ ఉన్నవారికి ఈ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. ఇక ఈ విత్తనాలను తినడం వల్ల లివర్ పనితీరు సైతం మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే కొవ్వులు, వ్యర్థాలు బయటకు వెళ్లిపోయి లివర్ క్లీన్ అవుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ విత్తనాలను తింటుంటే ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కనుక ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ముఖ్యంగా జీర్ణాశయ, చర్మ సంబంధిత ఇన్‌ఫెక్షన్లను, వ్యాధులను తగ్గించుకోవచ్చు.

చర్మ సమస్యలకు..

ఈ విత్తనాలను తింటుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. కాలోంజి విత్తనాలను శిరోజాలు, చర్మానికి సైతం ఉపయోగించవచ్చు. ఈ విత్తనాల నుంచి తయారు చేసే నూనె మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని అనేక రకాల చర్మ సమస్యలకు ఔషధంగా ఉపయోగించవచ్చు. ఈ నూనెను రాయడం వల్ల ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలు, ఇతర చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. ఇక ఈ విత్తనాలు కాస్త చేదుగా, ఘాటుగా ఉంటాయి. కనుక వీటిని నేరుగా తినలేరు. కాబట్టి వీటిని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా వీటిని పొడిగా చేసి మీరు తినే వంటకాలపై చల్లి తినవచ్చు. ఈ విధంగా కాలోంజి విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

## మీకు హైబీపీ, డయాబెటిస్ రెండూ ఉన్నాయా..? అయితే ఈ 3 రకాల ఆకులను తినండి..!

హెల్త్ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): హైబీపీ, డయాబెటిస్ అనేవి ప్రస్తుతం చాలా మందికి బద్ద శత్రువులుగా మారాయి. ఇవి రెండు మాత్రం ఒకదానికొకటి మిత్రులుగా ఉంటాయి. ఒక సమస్య ఉన్నవారికి మరొకటి సైతం కచ్చితంగా కొంత ఆలస్యంగానైనా వస్తోంది. దీంతో ఇవి రెండూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. బీపీ, షుగర్ రెండూ ఉన్నాయంటే అలాంటి వారు తమ ఆరోగ్యం పట్ల మిక్కిలి శ్రద్ధ వహించాల్సి వస్తోంది. ఈ రెండింటికి సంబంధించిన మందులను రోజూ క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే డాక్టర్లు సూచించినట్లుగా ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాలి. రోజూ వ్యాయామం చేయాలి. అలా అన్ని జాగ్రత్తలను పాటిస్తుంటేనే ఈ రెండింటినీ నియంత్రించేందుకు వీలవుతుంది. అయితే ఈ రెండు సమస్యలకు కామన్‌గా పనిచేసే ఆకులు కొన్ని ఉన్నాయి. వీటిని రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

తులసి..

తులసి మొక్క అందరి ఇళ్లలోనూ ఉంటుంది. ఆయుర్వేద ప్రకారం ఇందులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. తులసి ఆకులను రోజూ తీసుకుంటే అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. తులసి ఆకులను రోజూ ఉదయం పరగడుపునే నాలుగైదు నమిలి తింటుండాలి. లేదా 1 టీస్పూన్ తులసి ఆకుల రసాన్ని ఉదయం పరగడుపున తాగుతుండాలి. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా బీపీ, షుగర్ రెండింటికీ తులసి ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. కనుక ఈ రెండు సమస్యలు ఉన్నవారు తులసి ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. షుగర్ లెవల్స్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచడంలో తులసి ఆకులు బాగా పనిచేస్తాయి. కనుక వీటిని రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. తులసి ఆకులను తినడం వల్ల పలు ఇతర వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు.




కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు సైతం తగ్గుతాయి.

కరివేపాకులు..

ఇక బీపీ, షుగర్ రెండింటికీ పనిచేయడంలో కరివేపాకులు కూడా ఎంతో మేలు చేస్తాయి. కరివేపాకులను మనం నిత్యం కూరల్లో వేస్తుంటాం. కానీ కరివేపాకులు డయాబెటిస్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచగలవు. రోజూ 10 కరివేపాకులను ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తింటుండాలి. లేదా వాటి రసాన్ని తీసి అయినా తాగవచ్చు. కరివేపాకుల పొడిని నీరు లేదా మజ్జిగలో కలిపి తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. కరివేపాకులను రోజూ తినడం వల్ల బీపీ తగ్గుతుంది. షుగర్ లెవల్స్ ను నియంత్రణలో ఉంచవచ్చు. అలాగే ఈ ఆకులతో ఇంకా అనేక ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. గ్యాస్ ఉండదు. శరీరానికి ఐరన్ లభిస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా కరివేపాకులతో ఇతర లాభాలను కూడా పొందవచ్చు.

వేపాకులు..

డయాబెటిస్, బీపీని నియంత్రించడంలో వేపాకులు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ వేపాకుల రసాన్ని తాగాలి. లేదా వేపాకులను 3, 4 తీసుకుని కడిగి నేరుగా కూడా తినవచ్చు. వేపాకులను నీటిలో వేసి మరిగించి కూడా తాగవచ్చు. వేపాకులను తినడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తసరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. వేపాకులను తింటుంటే షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తింటే షుగర్ లెవల్స్ తగ్గడంతోపాటు షుగర్ కారణంగా వచ్చే ఇతర వ్యాధులను సైతం తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. చర్మంపై ఉండే గాయాలు, పుండ్లు మానుతాయి. ఇక వేపాకులను తినడం వల్ల పలు ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తింటుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా ఆకులను రోజూ తింటుంటే బీపీ, షుగర్ లు రెండింటికీ కామన్‌గా పనిచేస్తాయి. దీంతో ఎంతో ఉపయోగం ఉంటుంది.

KR TV క్రాంతి
శుక్రవారం 28 నవంబర్ 2025

# క్రీడలు

epaper.krtvnews.com

## వేలంలో స్పెషల్ అట్రాక్షన్‌గా మల్లికా సాగర్.. ఇంతకీ ఎవరు ఈమే!



స్పోర్ట్స్ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): WPL 2026 మొదటి మెగా వేలం నవంబర్ 27న న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంలో మొత్తం 277 మంది మహిళా ప్లేయర్స్ వేలానికి అందుబాటులో ఉండగా, వారిలో గరిష్టంగా 73 మంది అమ్ముడుపోతారని సమాచారం. ఈ మెగా వేలంలో ప్లేయర్స్‌కు మల్లికా సాగర్ వేలం నిర్వహిస్తున్నారు. గతంలో జరిగిన వేలంలో కూడా మల్లికనే వేలం నిర్వహించారు. WPL 2026 మెగా వేలంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఈ మల్లికా సాగర్ ఎవరు, ఆమె కథను ఈ స్టోరీలో తెలుసుకుందాం.

మల్లికా సాగర్ ఎవరు?

మల్లికా సాగర్ (మల్లికా సాగర్ వేలం నిర్వాహకురాలు WPL) కళా ప్రపంచంలో సుప్రసిద్ధ వ్యక్తిగా ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఫిలడెల్ఫియాలోని బ్రైన్ మావర్ కళాశాలలో మల్లికా.. కళా చరిత్ర(పెయింటింగ్, శిల్పం, వాస్తుశిల్పం వంటివి) అభ్యసించారు. 2001లో 26 ఏళ్ల వయస్సులో మల్లికా తన కెరీర్‌ను వేలం సంస్థ క్రిస్టీస్‌లో ప్రారంభించింది. ఆమె ఈ సంస్థకు తొలి భారతీయ వేలం పాటదారుగా మారింది. ప్రస్తుతం ఆమెకు ఈ రంగంలో 25 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఆమె ఐపీఎల్, WPL లలో వేలంపాటదారుగా ఉండటమే కాకుండా, గతంలో ప్రో కబడ్డీ లీగ్‌లో కూడా పనిచేసింది. ఆమె ప్రో కబడ్డీ లీగ్‌తో స్పోర్ట్స్ వేలంపాటదారుగా అరంగేట్రం చేశారు. ఆమె పీకేఎల్ 8వ సీజన్‌లో వేలంపాటదారుగా ఉంది.

WPL 2026 క్రీడాకారులను వేలం వేస్తున్న మల్లికా సాగర్ నికర విలువ సుమారు 15 మిలియన్లు లేదా దాదాపు 126 కోట్లని అంచనా. మల్లిక ముంబైలోని ఒక వ్యాపార కుటుంబం నుంచి వచ్చింది. ఆమె USA లోని ఫిలడెల్ఫియా బ్రైన్ మావర్ కళాశాలలో ఆర్ట్ హిస్టరీ చదివారు. హ్యూ ఎడ్మీడ్స్ ఆకస్మిక అనారోగ్యం తర్వాత 2023లో ఐపీఎల్ వేలంలో పాల్గొన్నప్పుడు ఆమెకు తొలిసారిగా గుర్తింపు వచ్చింది. ఈ రంగంలో ఆమె విశ్వాసం అందరి హృదయాలను గెలుచుకుంది. బీసీసీఐ ఆమెను 2024 నుంచి ఐపీఎల్ ఫుల్ టైం వేలంపాటదారుగా నియమించింది. ఆమె WPL గత సీజన్‌లో కూడా వేలంపాటదారుగా పనిచేశారు.

## జనవరి 9 నుంచి నాలుగో సీజన్.. వడోదరలో ఫైనల్..!




స్పోర్ట్స్ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్‌కు ముహూర్తం ఖరారైంది. మెగా వేలం రోజునే టోర్నీ ఆరంభ తేదీని బీసీసీఐ వెల్లడించింది. ఊహించినట్టుగానే జనవరిలోనే నాలుగో సీజన్ ప్రారంభం కానుంది. అయితే.. ముందుగా వినిపించిన జనవరి 7న కాకుండా జనవరి 9 నుంచి సీజన్ మొదలవ్వనుందని డబ్ల్యూపీఎల్ ఛైర్మన్ జయేశ్ జార్జ్ పేర్కొన్నారు. పురుషుల టీ20 ప్రపంచ కప్ నేపథ్యంలో డబ్ల్యూపీఎల్ షెడ్యూల్‌ను ముందుకు జరిపిన విషయం తెలిసిందే.

డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ మ్యాచ్‌లకు ఈసారి రెండు వేదికలనే ఖరారు చేశారు. నవీ ముంబై, వడోదర లోనే అన్ని మ్యాచ్‌లు నిర్వహిస్తామని డబ్ల్యూపీఎల్ ఛైర్మన్ జయేశ్ జార్జ్ తెలిపారు. జనవరి 9న నవీ ముంబైలో టోర్నీ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 5 న వడోదరలో ఫైనల్ బీసీసీఐ తెలిపింది. త్వరలోనే పూర్తి షెడ్యూల్ విడుదల చేయనున్నారు.

డబ్ల్యూపీఎల్ మూడో సీజన్ నాలుగు నగరాల్లో జరిగింది. ముంబై, బెంగళూరు, లక్నో, వడోదరలో మ్యాచ్‌లు నిర్వహించారు. అయితే.. కొన్ని కారణాల వల్ల ఈసారి రెండు నగరాలను మాత్రమే ఎంచుకున్నారు. ఇప్పటివరకూ జరిగిన మూడు సీజన్లలో ముంబై ఇండియన్స్ రెండు పర్యాయాలు, ఆర్సీబీ ఒకసారి విజేతగా నిలిచాయి. దాంతో.. నాలుగో సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచేందుకు ఢిల్లీ సిద్ధమవుతుండగా.. తొలిసారి ట్రోఫీని ముద్దాడాలని యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ పట్టుదలతో ఉన్నాయి. నాలుగో ఎడిషన్ కోసం ఐదు ఫ్రాంచైజీలు అట్టిపెట్టుకున్న క్రికెటర్లు వీళ్లే..

ముంబై ఇండియన్స్ : నాట్ సీవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు), హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), హేలీ మాథ్యూస్(రూ.1.7కోట్లు), అమన్‌జోత్ కౌర్(రూ.1.0కోట్లు), జి. కమలిని(రూ.50 లక్షలు).


ఢిల్లీ క్యాపిటల్స్ : జెమీమా రోడ్రిగ్స్,(రూ.2.2 కోట్లు) షఫాలీ వర్మ(రూ.2.2 కోట్లు), మరిజానే కాప్(రూ.2.2 కోట్లు), అనాబెల్ సథర్‌లాండ్(రూ.2.2 కోట్లు), నిక్కీ ప్రసాద్ అన్‌క్యాప్డ్(రూ.50 లక్షలు).

యూపీ వారియర్స్ : శ్వేతా షెరావత్ (రూ.50 లక్షలు).

ఆర్సీబీ : స్మృతి మంధాన(రూ.3.5 కోట్లు), రీచా ఘోష్(రూ.2.75కోట్లు), ఎలీసా పెర్రీ(రూ.2 కోట్లు), శ్రేయాంక పాటిల్ (రూ.60లక్షలు)లను మాత్రమే రీటైన్ చేసుకుంది.

గుజరాత్ జెయింట్స్ : బెత్ మూనీ(రూ.3.5కోట్లు), ఆష్ గార్డ్‌నర్(రూ.2.5కోట్లు).

## ముగ్గురు దిగ్గజాలను తప్పించాడు.. గంభీర్ కూడా తప్పుకోవాలి కదా?



స్పోర్ట్స్ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): ఏడాది వ్యవధిలో సొంతగడ్డపై భారత్‌కు రెండు వైట్‌వాష్ పరాభవాలు ఎదురయ్యాయి. గతేడాది నవంబర్‌లో న్యూజిలాండ్ చేతిలో 0-3తో టెస్టు సిరీస్ ఓడిపోవడం భారత క్రికెట్ చరిత్రలోనే ఓ మాయని మచ్చ. ఏడాది తిరిగాక అదే నవంబర్‌లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ 0-2తో వైట్ వాష్‌కు గురైంది. సఫారీలతో తొలి టెస్టులో స్వల్ప తేడాతో ఓడిపోయినా.. రెండో టెస్టులో ఏకంగా 408 పరుగుల తేడాతో ఓడడం మాత్రం దారుణం అనే చెప్పాలి. 12 ఏళ్ల పాటు సొంతగడ్డపై ఒక్క సిరీస్ ఓడిపోని టీమిండియా.. ఏడాది వ్యవధిలో రెండు సిరీస్‌ల్లో వైట్ వాష్‌కు గురి కావడం మామూలు విషయం కాదు.

వైట్ వాష్‌కు గురైన సమయంలో ప్రతి ఒక్కరు కెప్టెన్, ఆటగాళ్లను నిందిస్తారు. కానీ ఇప్పుడు మాత్రం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను ఓ రేంజ్‌లో విమర్శిస్తున్నారు. అందుకు చాలానే కారణాలు ఉన్నాయి. న్యూజిలాండ్ పరాభవం అనంతరం ముగ్గురు దిగ్గజ ప్లేయర్స్ తమ కెరీర్లకు ముగింపు పలికారు. ముందుగా సొంతగడ్డపై ఎన్నో సిరీస్ విజయాలు అందించిన లెజెండరీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆటకు అల్విదా చెప్పాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో తుది జట్టులో చోటు దక్కకపోవడంతో యాష్ రిటైర్మెంట్ ప్రకటించేశాడు. అశ్విన్‌ను గంభీర్ సైడ్ చేశాడని అందరూ అన్నారు.

న్యూజిలాండ్ టెస్ట్ పరాభవం స్టార్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను కూడా ఒత్తిడిలో పడేసింది. ఆస్ట్రేలియా సిరీస్లో కూడా ఈ దిగ్గజాలు రాణించలేదు. విమర్శలు వచ్చినా.. ఇద్దరూ రిటైరవ్వాలని అనుకోలేదు. ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు రో-కోలు సిద్ధంగానే ఉన్నారు. బాగానే ప్రాక్టీస్ కూడా చేశారు. సిరీస్‌కు కొన్ని వారాల ముందు అనూహ్యంగా రోహిత్, కోహ్లీలు గుడ్ బై చెప్పేశారు. ముందుగా రోహిత్ అల్విదా చెప్పగా.. కోహ్లీ ఆడుతాడని అందరూ అనుకున్నారు. టెస్ట్ క్రికెట్ అంటే ఎంతో ఇష్టం అని ఎప్పుడూ చెప్పే కోహ్లీ కూడా రిటైర్మెంట్ ఇచ్చేశాడు. దాంతో అందరూ షాక్ అయ్యారు. రో-కోలను పొమ్మనకుండా పొగబెట్టింది కోచ్ గౌతమ్ గంభీరే అనే ఆరోపణలు వచ్చాయి. గంభీరే ముగ్గురు దిగ్గజ ఆటగాళ్ల నిష్క్రమణకు కారణమయ్యాడు.

గౌతమ్ గంభీర్ కోచ్ అయ్యాక భారత్ ఖాతాలో వరుస సిరీస్ ఓటములు చేరాయి. న్యూజిలాండ్, శ్రీలంక, ఆస్ట్రేలియా సిరీస్ ఓటములు గంభీర్ ఖాతాలో ఉన్నాయి. ఇప్పుడు దక్షిణాఫ్రికా చేతిలో భారత్ వైట్ వాష్‌కు గురైంది. గ్యారీ కిర్‌స్టన్ హయాం నుంచి ఇన్ని ఓటములు ఏ కోచ్ ఖాతాలో లేవు. అంతేకాదు గంభీర్ హయాంలో సెలక్షన్ నిర్ణయాలు కూడా వివాదాస్పదం అయ్యాయి. ఫేమ్, ఫామ్ చూడకుండా.. ఇష్టమొచ్చిన ఆటగాళ్లను ఎంపిక చేసుకున్నాడు. ప్లేయింగ్ 11లో కూడా ఓ ఆటగాడికి నిర్దిష్ట స్థానం లేకపోయింది. ఈ నేపథ్యంలో గంభీర్‌పై వేటు పడాలని ఫాన్స్, నెటిజెన్స్ డిమాండ్ చేస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## జగజ్జేతలపై నోట్ల వర్షం.. కోటి కొల్లగొట్టిన తెలుగమ్మాయి..!



స్పోర్ట్స్ న్యూస్, 27 నవంబర్ (క్రాంతి న్యూస్): మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ మెగా వేలంలో ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరిస్తున్నాయి ఫ్రాంచైజీలు. ముఖ్యంగా ఈమధ్యే ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో అదరగొట్టిన క్రికెటర్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నారు. టీమిండియా విజయంలో కీలకపాత్ర పోషించిన స్పిన్నర్ శ్రీ చరణి కోటి కొల్లగొట్టింది. మ్యాచ్ విన్నర్ అయిన తెలుగమ్మాయిని రూ. 1.30కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది.

వన్డే ప్రపంచ కప్‌లో 14 వికెట్లతో రాణించిన శ్రీ చరణి కోసం ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీసి.. మ్యాచ్‌ను మలుపుతిప్పగల ఈ స్పిన్ సంచలనాన్ని మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్ గూటికి చేరింది. గత సీజన్‌లో రూ.55 లక్షలకే ఈ స్పిన్నర్‌ను తీసుకున్న ఢిల్లీ ఈసారి మెగా వేలంలో రూ.1.30 కోట్లు చెల్లించేందుకు సిద్ధమైంది. వరల్డ్ కప్‌లో భారత జట్టు విజయాల్లో కీలకమైన పేసర్ క్రాంతి గౌడ్ సైతం కోటిన్నర పలికింది.

పవర్ ప్లేలో చెలరేగిపోయే ఈ స్పీడ్‌స్టర్‌ను యూపీ వారియర్స్ ఆర్టీఎం ద్వారా రూ.50 లక్షలకు తీసుకుంది. నిరుడు ఢిల్లీకి ఆడిన రాధా యాదవ్‌ను ఈసారి మాజీ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దక్కించుకుంది. వేలంలో ఈ ఆల్‌రౌండర్‌ను రూ.65 లక్షలకు సొంతం చేసుకుంది ఆర్సీబీ.


శోభనకు 1.10కోట్లు

డబ్ల్యూపీఎల్ మూడో సీజన్లో ఆర్సీబీకి ఆడిన ఆశా శోభన వేలంలో భారీ ధర పలికింది. వికెట్ తీశాక శ్రీలంక దిగ్గజం హసరంగ స్టయిల్లో సెలబ్రేట్ చేసుకునే ఈ స్పిన్నర్‌ను యూపీ రూ.1.10కోట్లకు కొన్నది. ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ కూడా వేలంలో కోటికి ముందర ఆగిపోయింది. లైన్ అండ్ లెంగ్త్‌తో బ్యాటర్లను ఇరుకున పెట్టే ఈ పేస్ గన్‌ను ఆర్సీబీ రూ.90 లక్షలకు దక్కించుకుంది.

# భాగ్య శ్రీపై ఆ అనుమానం ఉండేది..

## డైరెక్టర్ సంచలన వ్యాఖ్యలు

కుర్ర హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటుంది. ఇక్కడ నటీనటులను ఓ దైవంగా భావించే కల్చర్‌ను ఇష్టపడిన ఆమె.. ఇక్కడే ఉండిపోవాలని అనుకున్నట్లు కూడా చెప్పింది. అలాంటి ప్రేమ తాను కూడా పొందాలనుకుంటున్నానని.. ఇందుకు ఎంతైనా కష్టపడుతానని తెలిపింది. ఇక తాజాగా ఆమె చేసిన 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీ రిలీజ్ కాగా పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో ఈ మూవీ డైరెక్టర్ మహేష్ బాబు పి ప్రశంసల వర్షం కురిపించాడు. 'భాగ్య శ్రీ బోర్సేను అనుకున్నప్పుడు అందరికీ డౌట్ ఉండేది.. యాక్టింగ్ బాగా చేయగలదా లేదా అని.. కానీ ఆడిషన్స్‌లో సింగిల్ షాట్‌లో అన్ని ఎమోషన్స్ పలికించింది. ఆమె పెయిన్‌ను చాలా బాగా చూపించగలదు' అంటూ కాంప్లిమెంట్స్ ఇచ్చాడు. దీనిపై కామెంట్స్ చేస్తున్న నెటిజన్లు.. ఆమె కచ్చితంగా స్టార్ హీరోయిన్‌గా ఎదుగుతుందని అంటున్నారు. ఆమె ఫ్యూచర్ ప్రాజెక్ట్స్‌కు ఆల్ ది బెస్ట్ చెప్తున్నారు.



# పవన్ కళ్యాణ్, లోకేష్ సినిమా ఫిక్స్..

## క్రేజీ అప్డేట్ వచ్చేసింది !



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గురించి ఎంత చెప్పినా తక్కువ అవుతుంది. రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూనే, సినిమాల్లో రాణిస్తున్నారు పవన్ కళ్యాణ్. ఛాన్స్ దొరికినప్పుడల్లా షూటింగ్లలో పాల్గొని, పెండింగ్ సినిమాలను ఫినిష్ చేస్తున్నారు. నిర్మాతలపై భారం పడకుండా ప్రయత్నాలు చేస్తున్నారు పవన్ కళ్యాణ్. అయితే అలాంటి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరో కొత్త ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ చెప్పిన కథకు పవన్ కళ్యాణ్ ఓకే చెప్పారట. అప్పట్లోనే వీళ్ళిద్దరి కాంబినేషన్ లో సినిమా రాబోతుందని వార్త బయటకు వచ్చింది.

కానీ అప్పుడు జరిగిన చర్చలు విఫలం అయ్యాయట. రాజకీయాల్లో ఫుల్ బిజీగా ఉన్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్, ఆ సమయంలో లోకేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని టాక్. కానీ లేటెస్ట్ గా లోకేష్ తో సినిమా చేసేందుకు పవన్ కళ్యాణ్ ఓకే చెప్పారట. కేవీఎన్ ప్రొడక్షన్ లో ఈ భారీ బడ్జెట్ సినిమా రాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కంప్లీట్ గా యాక్షన్ ఎంటర్టైనర్ అని టాక్ పంపిస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. కాగా రాజకీయాల్లో దూసుకు వెళ్తున్న పవన్ కళ్యాణ్ ఇటీవల ఓజీ సినిమాతో బంపర్ హిట్ అందుకున్నారు. ఈ సినిమా కంటే ముందు వచ్చిన హరిహర వీరమల్లు వచ్చింది. ఈ సినిమా పెద్దగా హిట్ కాకపోయినా ఓజీ సినిమా పవన్ కళ్యాణ్ కు మంచి హిట్ ఇచ్చింది.

ప్రస్తుతం హరీష్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో బిజీగా ఉన్నారు పవన్ కళ్యాణ్. ఈ సినిమా పూర్తి కాగానే సురేందర్ రెడ్డి తో మరో సినిమా చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాను 2026 అక్టోబర్ 27వ తేదీన రిలీజ్ చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారట. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడంలో పవన్ కళ్యాణ్ కృషి ఎంతో ఉందన్న సంగతి తెలిసిందే. అంతేకాదు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత డిప్యూటీ ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నారు పవన్ కళ్యాణ్. ఇప్పుడు పాలనలో కూడా తన మార్కు చూపిస్తున్నారు.

# యాంకర్ శివజ్యోతికి షాకిచ్చిన టీటీడీ ?

యాంకర్ శివ జ్యోతి గురించి తెలియని వారు ఉండరు. తీన్మార్ సావిత్రిగా పాపులారిటీ సంపాదించిన శివజ్యోతి, తెలంగాణ యాస, భాషలో మాట్లాడుతూ అందరినీ ఆకట్టుకుంటూ ఉంటుంది. ఓ ప్రముఖ న్యూస్ ఛానల్ లో న్యూస్ రీడర్ గా కెరీర్ ప్రారంభించిన యాంకర్ శివ జ్యోతి, 2019లో బిగ్ బాస్ హౌస్ లోకి కూడా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత పలు టీవీ షోలలో, ఈవెంట్స్ లో పాల్గొంటూ యాంకరింగ్ చేస్తూ దుమ్ము లేపుతున్నారు. అంతేకాదు, జ్యోతక్క పేరుతో సొంత యూట్యూబ్ ఛానల్ కూడా నడిపిస్తున్నారు.



అయితే అలాంటి యాంకర్ శివ జ్యోతి తాజాగా వివాదంలో చిక్కుకున్నారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం క్యూ లైన్ లో టీటీడీ పాలక మండలి అందించే అన్న ప్రసాదం పై హాట్ కామెంట్స్ చేశారు. మేము రిచెస్ట్ బిచ్చగాళ్ళమంటూ యాంకర్ శివ జ్యోతి చేసిన వ్యాఖ్యలు వివాదంగా మారాయి. దీనిపై తిరుమల శ్రీవారి భక్తులతో పాటు హిందూ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ వివాదం రాజుకోవడంతో వెంటనే, క్షమాపణలు కూడా చెప్పారు యాంకర్ శివ జ్యోతి. ఈ మేరకు ఓ వీడియోను కూడా వదిలారు. దీంతో సమస్య ముగిసిందని అందరూ అనుకునే లోపు, యాంకర్ శివజ్యోతి గురించి మరో న్యూస్ బయటకు వచ్చింది.

యాంకర్ శివజ్యోతిపై టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇంకెప్పుడూ తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలు లేకుండా యాంకర్ శివ జ్యోతి ఆధార్ కార్డును టీటీడీ అధికారులు బ్లాక్ చేసినట్లు సోషల్ మీడియా ఓ న్యూస్ వైరల్ చేస్తున్నారు. ఇటీవల శ్రీవారి ప్రసాదాన్ని అవహేళన చేసినట్లు మాట్లాడిన నేపథ్యంలో శివజ్యోతిపై టీటీడీ యాక్షన్ తీసుకుందని, శివజ్యోతి క్షమాపణలు చెప్పినా వదిలిపెట్టలేదంటూ ప్రచారం చేస్తున్నారు. ఇక ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హిందూ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. టీటీడీ పాలక మండలి సరైన నిర్ణయం తీసుకుందంటూ మెచ్చుకుంటున్నాయి.

# జైలర్-2 లోకి ఎంట్రీ ఇవ్వనున్న పూరీ హీరో



నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన సూపర్ హిట్ చిత్రం జైలర్. ఈ చిత్రం సూపర్, డూపర్ హిట్ కావడంతో తాజాగా జైలర్-2 ను తెరకెక్కించే పనిలో మేకర్స్ ఉన్నారు. రిలీజ్‌కు ముందు నుంచే జైలర్ -2 సినిమాపై ప్రేక్షకులలో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఒక స్టార్ హీరో ఎంట్రీ ఇచ్చారని, ఇప్పటికే ఆయనకు సంబంధించిన సీన్లను చిత్రీకరిస్తున్నారని టాక్ నడుస్తుంది. ఇంతకీ ఆ స్టార్ హీరో ఎవరు, ఆయన నిజంగానే ఈ సినిమాలో భాగం అయ్యారా అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. జైలర్ - 2 సినిమాలో పలువురు స్టార్స్ కేమియో పాత్రల్లో కనువిందు చేస్తారని గతంలోనే చిత్ర యూనిట్ తెలిపింది. అయితే ప్రస్తుతం వైరల్ అవుతున్న న్యూస్ ఏంటంటే.. ఈ సినిమాలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి భాగం అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సేతుపతి సీన్లను గోవాలో షూట్ చేస్తున్నారని టాక్ నడుస్తుంది. గతంలో కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్‌లో వచ్చిన 'పెట్టా' సినిమాలో రజినీకాంత్-విజయ్ సేతుపతి కలిసి నటించారు. అయితే జైలర్-2లో నిజంగానే విజయ్ సేతుపతి నటిస్తున్నాడా అనే విషయంపై అఫీషియల్ క్లారిటీ రావాల్సి ఉంది. ప్రస్తుతం విజయ్ సేతుపతి - పూరీ జగన్నాథ్ డైరెక్టర్ ఒక ప్యాన్ ఇండియా సినిమాలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకున్నట్లు మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ క్రమంలో పూరీ హీరో రజినీకాంత్ సినిమాలో భాగం అయ్యాడనే వార్తలు వైరల్‌గా మారాయి.

Printed, Published and owned by --------------------, Printed at --------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com